


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం

శ్రీ సత్యసాయి

బుధవారం, 24 డిసెంబర్ 2025

పేజీలు 16




# వైసీపీది ఉన్మాదం.. అమానుషం!

జన్మదినమని జగన్‌కు బహిరంగ ప్రదేశాల్లో రక్తతర్పణం

బహిరంగ ప్రదేశాల్లో బలిదానంపై సర్వత్రా విమర్శలు

సన్నివేశాలు చూసి భయబ్రాంతులైన ప్రజానీకం

అధికారం కోల్పోయిన మారని వైసీపీ తీరు

కూటమి నాయకులను రెచ్చగొడుతూ...

- రప్పా రప్పా నరుకుతామంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు

- రాష్ట్ర పోలీసు యంత్రాంగం సీరియస్..

కదిలిన జిల్లా పోలీస్ యంత్రాంగం

శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:

మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమాలు ఎందరినో భయబ్రాంతులకు గురిచేసింది.

**జగన్ జన్మదిన వేడుకలు చూస్తుంటే....**

సమాజం ఎక్కడికి పోతుందో అనుమానం ప్రతి ఒక్కరిలో కలుగకు మానదు... సమాజంలో మనమంతా మనుషులమే.... నాగరిక సమాజంలో ఉన్నాం చట్టాలు నైతిక విలువలు పాటిస్తూ జంతు నిషేధాలు మరచి వైసిపి నాయకులు అమ్మానుసంగా వ్యవహరించారు. జగన్ పుట్టినరోజున పొట్టేలు మేకలను బహిరంగ ప్రదేశాలలో వేటకుడవలతో నరకడమేమిటి రక్తం చిందిస్తున్న ఆ పొట్టేలును ఎత్తుకొని జగన్ ఫ్లెక్సీ కు రక్తార్పణం చేయడమేమిటి? సభ్య సమాజం భయభ్రాంతులకు

**ఉమ్మడి జిల్లా వ్యాపితంగా చూస్తే ఆ పార్టీ కార్యకర్తలు చేసిన ఉన్మాద అరాచక అమ్మానుసం చూస్తుంటే ప్రతి ఒక్కరి ఒళ్ళు జలదరించక మానదు. ఏ నాయకులైన జన్మదిన వేడుకలు జరుపుకుంటే కేక్ కట్ చేయడం పేదలకు రోగులకు అన్నదానం పాలు బ్రెడ్లు పంపిణీ చేయడం పాలాభిషేకాలు చేయడం తమ నాయకుడు చల్లగా ఉండాలని దేవాలయాల్లో పూజలు అభిషేకాలు చేయడం ఎక్కడైనా చూస్తుంటాం.**

04



వినియోగదారుల చట్టాలపై విద్యార్థులకు

## అవగాహన కల్పించాలి

**జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

పుట్టపర్తి. మేజర్ న్యూస్: వినియోగదారుల హక్కులు, చట్టాలపై పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. వినియోగదారుడు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, తద్వారా నష్టపోయిన సందర్భంలో రసీదును ఆధారంగా చేసుకొని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వినియోగదారుల ఫోరమ్‌లలో కేసు నమోదు చేయవచ్చునన్నారు. జాతీయ వినియోగదారుల సహాయ కేంద్రం టోల్ ఫ్రీ నంబర్లు 14404 లేదా 1915 ద్వారా ఫిర్యాదు చేసి సమస్యలకు పరిష్కారం పొందవచ్చునన్నారు. అన్ని స్థాయిల్లో వినియోగదారుల చట్టాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఎంఆర్పి ధరకు మించి వస్తువులు కొనుగోలు చేయకూడదని, పౌరసరఫరాల శాఖతో పాటు తూనికలు-కొలతల శాఖలు ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత పెంచాలని ఆదేశించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన

మిగతా 3లో

# తండ్రే హంతకుడు!!



తుంగభద్ర కాలువలో ఇద్దరు అమాయక కూతుళ్లను తోసేసిన కర్కశ తండ్రి!!

- దేవాలయానికి తీసుకెళ్తానని నమ్మించి ఘాతుకం!

రాయదుర్గం బొమ్మనహాల్ మండలంలో హృదయ విదారక విషాదం!!

ఒక బాలిక మృతదేహం లభ్యం ... మరో బాలిక మృత దేహం కోసం గాలింపు

02

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు

## హాజరుకావాలని వార్డెన్లకు ఆదేశాలు ఇస్తాం

**జిల్లా సాంఘిక, బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రతి సోమవారం మండలాల తహశీల్దార్ కార్యాలయాలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఆయా మండలాల్లోని హాస్టల్ వార్డెన్లు.. హాజరుకావాలని మరోసారి ఆదేశాలు ఇస్తామని జిల్లా సాంఘిక, బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సంక్షేమ హాస్టల్స్ వార్డెన్ల డుమ్మా పై సూర్య దినపత్రికలో ప్రచురితమైన కథనంపై డిడి కుష్బూ కొఠారి స్పందిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల తహసిల్దార్ కార్యాలయాల్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరుకావా లని సాంఘిక, బీసీ సంక్షేమ వార్డెన్ లకు .. సమావేశాలలో ఆదేశించామని, మొదట్లో వార్డెన్లు కూడా తహసిల్దార్ కార్యాలయాలకు వెళ్లారని తెలిపారు. అయితే ఎక్కడ పిటిషన్లు రావడం లేదని .. వార్డెన్లు వెళ్లడం లేదని చెబుతున్నారని తెలిపారు. అయితే ఇప్పటి నుంచి కూడా సాంఘిక సంక్షేమ శాఖ నుండి ఒక వార్డెన్, బీసీ సంక్షేమ శాఖ నుండి ఒక వార్డెన్ ప్రతి సోమవారం మండల కేంద్రాలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో.. ఆయా డివిజనల్ అధికారులతో సమన్వయం చేసుకొని వార్డెన్లు హాజరయ్యేలా.. త్వరలో జరిగే సమావేశాలలో తెలియజేస్తామని డిడి కుష్బూ కొఠారి తెలియజేశారు.

# పాలన పట్టని పాలకులు!!



**భార్యలు సర్పంచులు.. మండల సర్వసభ్య సమావేశానికి హాజరయ్యేది భర్తలా ?**

**మండల అధికారులు ముందే సమాచారం ఇవ్వలేదు?**



**సర్పంచుల భర్తలతో సర్వసభ్య సమావేశం కొనసాగించిన అధికారులు**

**సమావేశానికి ప్రజాప్రతినిధుల డుమ్మా.**

పెద్దవడుగూరు మేజర్ న్యూస్: స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పాలన పట్టనట్టు వ్యవహరించడంతో ప్రజా సమస్యలను అడిగే వారు లేక మంగళవారం స్థానిక ఎంపీ డీవో కార్యాలయంలో జరిగిన సర్వే సమావేశం నామమాత్రంగా జరిగినట్టుంది. మండల వ్యాప్తంగా 25 పంచాయితీలు 13 ఎంపీటీసీ స్థానాలు ఒక జడ్పిటిసి స్థానము ఉండగా కేవలం పది మంది ప్రజాప్రతినిధులు మాత్రమే హాజరు అయ్యారు ఇందులో కూడా 13 మంది మహిళా సర్పంచులు ఉండగా వారి స్థానంలో వారి భర్తల హాజరయ్యారు సమస్యలు అడిగే వారు లేక అధికారులు కూడా కొంతమంది పంచాయతీ కార్యదర్శులు సంతకాలు చేసి వెళ్లి పోయారు మరి కొంతమందినామమాత్రంగా సర్వ సమావేశాన్ని జరిపి తూతూ మంత్రంగా ముగించారు. నీటి ఎద్దడి రాకుండా ప్రణాళికలు వేయాల్సిన పంచాయతీరాజ్ శాఖ ఆ ఊసే లేకుండా సమావేశం ముగించారు అలాగే ఆయకట్టు కింద రెండో పంటగా ఎక్కువమంది రైతులు జొన్న కొర్ర గోధుమ వంటి పంటలు

మిగతా 3లో

## జాతీయ ఉత్తమ రైల్వే వర్క్‌షాప్ గా సి ఆర్ఎస్...

### జనవరి 05న జరిగే రైల్వే 70వ వారోత్సవాలలో రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ చే ప్రధానం...



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోఉన్న తిరుపతిలోని క్యారేజీ రిపేర్ షాప్ (సి ఆర్ ఎస్) జాతీయ స్థాయిలోనే ఉత్తమ రైల్వే వర్క్ షాప్ గా ఎంపిక అయ్యింది. భారతీయ రైల్వే 70వ వారోత్సవాల సందర్భంగా రైల్వేశాఖ దేశవ్యాప్తంగా మొత్తం 26 ఉత్తమ పురస్కారాలను ప్రకటించింది. ఇందులో తిరుపతి రైల్వే క్యారేజి రిపేర్ షాప్ (సి ఆర్ ఎస్) ఉండటం విశేషం. న్యూఢిల్లీలోని ప్రగతి మైదానం,భారత్ మండపంలో జనవరి 05న జరిగే రైల్వే వారోత్సవాల కార్యక్రమంలో రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, తిరుపతి వర్క్ షాప్ చీఫ్ వర్క్ షాప్ మేనేజర్ శ్రీనివాస్ లకు ఈ ఉత్తమ పురస్కారాన్ని అందజేస్తారు.

## మార్కెట్ యార్డు అభివృద్ధికి నిధులు కెటాయించండి

### రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ గొడసలపల్లి హనుమంత్ రెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ శ్రీయుత మార్కెట్ కమిటీ అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించినట్లు రాయదుర్గం మార్కెట్ చైర్మన్ హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.. కడప నందు నిర్వహించిన అవగాహన సదస్సులో మార్కెట్ కమిటీలు అధ్యక్షులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా రాయదుర్గం మార్కెటింగ్ అభివృద్ధి గురించి మార్కెటింగ్ కమిషనర్ శ్రీయుత దృష్టికి హనుమంత్ రెడ్డి తీసుకెళ్లారు.

## పయ్యావుల శీనప్పను దేవమ్మ జాతరకు ఆహ్వానించిన... ధర్మ తేజ





కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : జనవరి 5వ తేదీ నుండి ఏడవ తేదీ వరకు రాకెట్ల దేవమ్మ జాతర పండుగకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోదరుడు పయ్యావుల శీనప్పను స్వగ్రామం కౌకుంట్ల గ్రామంలో వెళ్లి పండుగకు ఆహ్వానించారు. ఎన్నో సంవత్సరాలకు ఒకసారి జరిగే పండుగకు రాకెట్ల గ్రామంలో భారీ ఏర్పాట్లు చేస్తూ, గ్రామ దేవత పండుగను అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు సిద్ధం చేసుకుంటున్నారని పయ్యావుల శీనప్పతో ధర్మ తేజ చర్చించారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక సేవలపై ఇరువురు చర్చించుకున్నారు.

## హెచ్ఎల్సి కాలువలోకి ఇద్దరు పిల్లలను తోసేసిన తండ్రి



బొమ్మనహల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం నేమ కళ్ళు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ఇద్దరు బాలికలను తండ్రి హెచ్ఎంసీ కాలువలోకి తోసేశారు. ఆరవ తరగతి చదువుతున్న సింధు, ఐదవ క్లాస్ చదువుతున్న కె అనసూయ అను విద్యార్థులను కర్ణాటక ప్రాంతంలోని సిరిగేరి ప్రాంతంలో ఉన్న కాలువలో తండ్రి కల్లప్ప కాలువలో పడేశాడు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మోడల్ బుక్స్ టెక్స్ పేపర్లు ఉచితంగా అందజేత



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : కస్తూరిబా గాంధీ బాలికలా విద్యాలయం నందు బొమ్మనహల్ మండల్ కేజీబీవీ పాఠశాలకు యుటిఎఫ్ సభ్యులు అందరూ కలిసి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ యుటిఎఫ్ మోడల్ బుక్స్, టెస్ట్ పేపర్లు ఉచితంగా పంపిణీ చేశారని ప్రిన్సిపాల్ కమలమ్మ తెలిపారు. మండల విద్యాధికారి యు మల్లికార్జున, యు వీరన్న ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భవన మురళి, ప్రధాన కార్యదర్శి ఎం ఆంజనేయులు, రామలింగాదేవి, వాణిశ్రీ బ్రహ్మేశ్వరి, పద్మజ, సునీత రాజేశ్వరి, హేమలత, కేజీబీవి ఉపాధ్యాయుల బృందము విద్యార్థులందరూ పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ ఈ టెస్ట్ పేపర్లను సద్వినియోగం చేసుకొని మంచి మార్కులు సాధించి అందరూ 100 శాతం ఉత్తీర్ణులు కావాలని తెలియజేశారు.

### క్రైస్తవుల కష్టాలు తీర్చేందుకు

## ఎన్నో సంక్షేమ పథకాలు

గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : క్రైస్తవుల కష్టాలు తీర్చేందుకు తేదేపా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని వ్యక్తుల పేర్కొన్నారు. గుంతకల్ పట్టణంలోని కల్వరి టెంపుల్ నందు నారా లోకేష్ అభిమాన సంఘం నాయకుడు ఆనంద రెడ్డి నిర్వహించిన చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గుంతకల్ మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముందుగా క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు. క్రైస్తవ నిరుపేద మహిళలకు వితంతువులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా చీరలు పంపిణీ చేస్తున్న ఆనంద్ రెడ్డి ని సహకారం అందించిన డాక్టర్ పత్తిహిమబిందుని అభినందిస్తున్నానని అన్నారు. 2014, 19 టిడిపి ప్రభుత్వంలో క్రైస్తవులకు ధనవంతులతో సమానంగా పండగలు సంతోషంగా జరుపుకోవాలని క్రిస్మస్ కానుకను



అందించారు. క్రైస్తవులకు మేనమామ చెప్పుకునే జగన్ క్రైస్తవుల సోదరుల కోసం చేసింది ఏమీ లేదని మండిపడ్డారు. మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వా న్ని, ఆసరా అవుతున్న నాయకులను ఎన్నుకొని మరిన్ని సేవలు పొందాలని కొని ఆడారు. కుల మత ప్రాంత భేదాలు లేకుండా అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని కూడా సమానంగా అందిస్తుంది కూటమి ప్రభుత్వం. ఎన్నికల ఇచ్చిన మాట ప్రకారం ఉచిత గ్యాస్ సిలిండర్ సంవత్సరానికి మూడు, తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి, రైతులకు రెండు విడతలలో 14,000 ఇప్పటికి అందించడం, ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులకు వితంతువులకు ?4,000 పింఛను, వికలాంగులకు 6000, మంచానికే పరిమితమైన వారికి 15000 అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వై. సుధాకర్, రవి, డాక్టర్ పత్తి హిమబిందు తదితర నాయకులు పాల్గొన్నారు.

## తండ్రే హంతకుడు!!

### తుంగభద్ర కాలువలో ఇద్దరు అమాయక కూతుళ్లను తోసేసిన కర్కశ తండ్రి!! - దేవాలయానికి తీసుకెళ్తానని నమ్మించి ఘాతుకం!

### రాయదుర్గం బొమ్మనహల్ మండలంలో హృదయ విదారక విషాదం!!

### ఒక బాలిక మృతదేహం లభ్యం ,మరో బాలిక మృత దేహం కోసం గాలింపు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : రాయదుర్గం , బొమ్మనహాల్.అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలో మానవత్వాన్ని తలదన్నే హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామానికి చెందిన కల్లప్ప (45) అనే వ్యక్తి తన ఇద్దరు చిన్న కూతుళ్లను తుంగభద్ర ఎల్ఎల్‌సీ కాలువలోకి తోసేసిన సంఘటన గ్రామాన్ని శోకసంద్రంలో ముంచింది.కల్లప్ప ఆదివారం రోజున తన కూతుళ్లు సింధు (11), అనసూయ (8)లను కర్ణాటకలోని ఒక దేవాలయానికి తీసుకెళ్తానని నమ్మబలికి ఇంటి నుంచి తీసుకెళ్లాడు. అయితే కర్ణాటకలోని సిరిగిరి క్రాస్ సమీపంలో ఉన్న తుంగభద్ర ఎల్ఎల్‌సీ కాలువ వద్దకు తీసుకెళ్లి ఇద్దరినీ కాలువలోకి తోసేశాడు.ఈ ఘాతుకం అనంతరం ఏమి తెలియనట్టుగా తిరిగి గ్రామానికి చేరుకున్నాడు. రెండు రోజులైనా పిల్లలు ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య శిల్పతో పాటు కుటుంబ సభ్యులు కల్లప్పను ప్రశ్నించగా అతడు మౌనం వహించాడు.మంగళవారం ఉదయం గ్రామస్తులు, బంధువులు గట్టిగా నిలదీయడంతో మద్యం మత్తులో ఉన్న కల్లప్ప "కూతుళ్లను కాలువలోకి







తోసేశాను" అని ఒప్పుకున్నాడు. దీంతో షాక్‌కు గురైన కుటుంబ సభ్యులు వెంటనే బొమ్మనహాల్ పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకు న్న వెంటనే ట్రైనీ ఎస్సై నవీన్, ఏఎస్ఐ హను మంత్ గ్రామానికి చేరుకుని కల్లప్పను అదుపు లోకి తీసుకొని విచారించారు. అతడు తీవ్ర మద్యం మత్తులో ఉండటంతో పాటు రసాయనిక పదార్థాలు ఏమైనా సేవించా డా? అనే అనుమానంతో వైద్య పరీక్షల నిమిత్తం బళ్లారికి తరలించారు.గట్టి విచారణలో కల్లప్ప తన నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం పోలీసులు కాలువ పరిసర ప్రాంతాల్లో గాలింపు చేపట్టగా మంగళ వారం మధ్యాహ్నం సింధు అనే బాలిక మృతదేహం శవమై లభ్యమైంది. మరో బాలిక అనసూయ మృతదేహం కోసం గాలింపు కొనసాగుతోంది.మృతిచెందిన సింధు, అనసూయ ఇద్దరూ నేమకల్లు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. ఒకరు ఐదో తరగతి, మరొకరు ఆరో తరగతి చదువుతుండగా, వారి అకాల మరణం గ్రామాన్ని విషాదంలో ముంచింది.ఈ ఘటనపై గ్రామమంతా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తుండగా, తండ్రి చేతిలోనే పిల్లలు ప్రాణాలు కోల్పోవడం అత్యంత అమానుషమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.

## కె.ఎస్.ఎన్ క్రీడా విద్యార్థినులకు న్యాయం చేయాలి!

### పిడిపై చర్యలకు డిమాండ్



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : కె.ఎస్.ఎన్ డిగ్రీ కళాశాలలో క్రీడా విద్యార్థినులకు జరిగిన అన్యాయంపై చర్యలు తీసుకో వాలని వైయస్సార్ విద్యార్థి విభా గం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ డిమాండ్ చేశారు. మహిళా విద్యార్థులపై పీడీ పక్షపాత ధోరణి, అసభ్య ప్రవర్తన, అర్హులను అనర్హులుగా చూపించడంపై వీసీ అనిత, రిజిస్టర్ రమేష్‌బాబులకు వినతి పత్రం అందజేశారు. స్పోర్ట్స్ సెక్రటరీ పీడీలకు మద్దతుగా నిలిచి విద్యార్థినులకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఈ అంశంపై ఆర్జెడి రవీంద్రనాథ్ కళాశాలలో విచారణ చేపట్టి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. పూర్తి విచారణ అనంతరం పీడీపై చర్యలు తీసుకుని మహిళా కళాశాలకు మహిళ పీడీని నియమిస్తామని అనంతపురానికి విచ్చేసిన ఆర్ జె డి రవీంద్రనాథ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి పులి కార్తికేయ, సాహెబ్, శివ, ఫయాజ్ ,హరీష్ ,చరణ్, మహేష్ ,తేజ ,ప్రేమ్ సాయి, ముత్యాల్ రెడ్డి, యశ్వంత్ ,భరత్, షావలి, గౌస్ ,జాఫర్ , జీలాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఏబీసీడీ అవార్డు గ్రహీతలను సన్మానించిన ఏపీజేఎఫ్



రాయదుర్గం, మేజర్ న్యూస్: నేరపరి శోధనలో రాష్ట్ర స్థాయి అవార్డు ఫర్ బెస్ట్ క్రైమ్ డిటెక్షన్ (ఏబీసీడీ) అవార్డు గ్రహీతలకు మంగళవారం ఏపీజేఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం చేసినట్లు జిల్లా ఉపాధ్యక్షులు హుజేఫా, వంద్రమ్మ నియోజకవర్గ అధ్యక్షులు ఓబులేసు తెలిపా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేరపరిశోధనలో భాగంగా ఉత్తరాది రాష్ట్రాలకు వెళ్లి సైబర్ నేరగాళ్లను పట్టుకుని సొమ్మును రికవరీ చేయడం ఆషామాషీ కాదన్నారు. అలాంటి సైబరేనేరగాళ్లను పట్టుకుని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ సహకారంతో కేసును చేధించడం అభినందనీయమ న్నారు. చాకచక్యంగా కేసు చేధించినందుకు రాష్ట్ర ఐజీ చేతుల మీదుగా ఏబీసీడీ అవార్డు పొందిన డీఎస్పీ రవిబాబు, రాయదుర్గం అర్బన్, రూరల్ సీఐలు జయానాయక్, వెంకటరమణ, కణేకల్లుఎస్ ఐ నాగమధులను వారు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈసీ మెంబర్లు మధుసూదన్, భాష,మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.





## పార్టీలకు అతీతంగా బాధితులను పరామర్శిస్తున్న ధర్మ తేజ

### కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షున్ని పరామర్శించిన టిడిపి యువ నాయకుడు

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా బాధితులను పరామర్శిస్తూ, బాధితులకు అండగా నిలుస్తూ, కార్యకర్తలకు కష్టం వస్తే నేనున్నానంటూ సామాజిక సేవలకు ముందుగా స్పందించే టిడిపి యువ నాయకుడు ధర్మతేజ అని చెప్పుకోవచ్చు. కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, ప్రముఖ పాత్రికేయుడు రాజన్న ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయం సోషల్ మీడియాలో ఎమ్మెల్యే సురేంద్రబాబు చూసి వెంటనే స్పందిస్తూ బాధితుల దగ్గరకు యువ నాయకులు ధర్మతేజని పంపించారు. చికిత్స పొందుతున్న రాజన్నను ధర్మ తేజ, పరామర్శించి, మెరుగైన వైద్యం కోసం డాక్టర్లతో మాట్లాడి పూర్తిస్థాయిలో వైద్యం అందించాలని ధర్మ తేజ డాక్టర్లకు విజ్ఞప్తి చేశారు. అనంతరం రాజన్న కుటుంబ సభ్యులతో ధర్మ తేజ మాట్లాడుతూ మెరుగైన వైద్యంతో పాటు, అన్ని విధాలుగా నేను మీకు తోడుగా ఉంటానని, ఎలాంటి కష్టం వచ్చినా నన్ను సంప్రదించాలని వారి కుటుంబ సభ్యులకు ధర్మతేజ విజ్ఞప్తి చేశారు.

## సుగ్గమ్మ దేవి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ పవిత్ర



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని హెచ్ గవి సిద్దాపురం గ్రామంలో వెలసిన గ్రామ దేవత సుగ్గమ్మ దేవి పూజ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు ఎంపీపీ పవిత్ర, భాజపా నాయకుడు వన్నూరు స్వామి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.. అనంతరం అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు వెంకటేష్, గవియప్ప, ప్రకాష్, శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు..

# నగరంలో 5సబ్ స్టేషన్లు, భూగర్భ విద్యుత్ కేబుల్‌కు ప్రతిపాదనలు

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటిని కలిసి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే**

**5ప్రాంతాల్లో సబ్ స్టేషన్ల నిర్మాణాల కోసం ప్రతిపాదనలు**

**నగరంలో మెరుగైన భద్రత కోసం భూగర్భ కేబుల్ వేయాలని విజ్ఞప్తి**

**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో విద్యుత్ వినియోగం రోజు రోజుకీ ఎక్కువ అవుతున్న నేపథ్యంలో నాణ్యమైన సరఫరా కోసం అదనపు విద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృషి చేస్తున్నారు. ఇప్పటికే అధికారుల ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేయించిన ఎమ్మెల్యే మంగళవారం విజయవాడలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను కలిశారు. నగరంలో విద్యుత్ డిమాండ్‌ను ఎక్కువగా ఉందని, నివాస మరియు వాణిజ్య రంగాలకు నిరంతరాయంగా సరఫరాను అందించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ఐదు అదనపు 33 11 కెవి . విద్యుత్ సబ్‌స్టేషన్‌లను మంజూరు చేయాలని కోరారు. ఇందులో లక్ష్మీనగర్



(ఇండోర్), ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతం, ఏ.నారాయణపురం, ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతం, కళ్యాణదుర్గం రోడ్డులో విద్యుత్ సబ్ స్టేషన్ల అవసరం ఉందన్నారు. ఇందుకు అవసరం ఉన్న అంచనాలను మంత్రికి వివరించారు. మరోవైపు పెరుగుతున్న పట్టణ మౌలిక సదుపాయాల కోసం, భద్రత దృష్ట్యా అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై మంత్రి గొట్టిపాటి సానుకూలంగా స్పందించా రు. ఈ ప్రతిపాదనలపై అధికారులతో చర్చించి నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరంలో విద్యుత్ సమస్యలు తీర్చడానికి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. భవిష్యత్ లో ఎక్కడా అవాంతరాలు లేకుండా అదనపు సబ్ స్టేషన్లు తీసుకురావడంతో పాటు అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాటు చేస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# రైల్వేలో ఘనంగా పెన్షనర్ల దినోత్సవం...



**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ కేంద్రంలోని రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో పెన్షనర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అఖిలభారత రిటైర్డ్ రైల్వేమెన్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సౌకర్యార్థం ఎస్ బి ఐ అంద జేసిన కంప్యూటర్, ప్రింటర్లను డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా హర్షధ్వానాలమధ్య ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు డి ఆర్ ఎం సుధాకర్, సీనియర్ డి ఎఫ్ ఎం వై.సందీప్, సీనియర్ డి ఇ ఎన్ (సమన్వయం) జి బి ఎస్ శ్రీనివాస్,డి పి ఒ హెచ్ ఎల్ ఎన్ ప్రసాద్, ఎస్ బి ఐ చీఫ్ మేనేజర్ కె.సురేష్ కుమార్, జాతీయ రిటైర్డ్ రైల్వేమెన్స్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్.వి.సుంకప్ప తదితరులు మాట్లాడుతూ పెన్షనర్ల సౌకర్యార్థం రైల్వే యాజమాన్యం కల్పిస్తున్న సదుపాయాల గురించి వివరించారు. రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గుంతకల్లు డివిజనల్ అధ్యక్షుడు రామమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్, కోశాధికారి డాక్టర్.జి.వీరన్న కమిటీ సభ్యులు సత్యవిజయరాజ్, యల్లప్ప, చింతలయ్య,అధిక సంఖ్యలో పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ..

**తెదేపా రాష్ట్ర నాయకులు పయ్యావుల శ్రీనివాసులు..**

**భాజపా జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్..**



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల కేంద్రంలోని సుగాలి సుజిత భాయ్ కి మంగళవారం రాష్ట్ర నాయకులు పయ్యావుల శ్రీనివాసులు చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా సుజిత బాయ్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఉరవకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు పయ్యావుల శ్రీనివాసులకు, అలాగే బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వానికి తెదేపా బిజెపి జనసేన నాయకులకు రుణపడి ఉంటామని ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్టి మోర్చా జిల్లా నాయకులు వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

వ్యాస రచన, ఉపన్యాస పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు జాయింట్ కలెక్టర్ నగదు బహుమతులు మరియు ధ్రువపత్రాలను అందజేశారు. వినియోగదా రుల చట్టాలపై అవగాహన కల్పించిన స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులకు సర్టిఫికెట్లు ప్రదానంచేశారు. కార్యక్రమంలో సురేష్, బాబయ్య లు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**పామిడి మేజర్ న్యూస్ :** పట్టణంలోని సరస్వతి విద్యా మందిరంలో సోమవారం జాతీయ గణిత దినోత్సవమును ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ 2012 సంవత్సరాన్ని జాతీయ గణిత దినోత్సవము (మ్యాథ్ డే )గా ప్రకటించడంతో అప్పటి నుండి ప్రతి ఏటా డిసెంబర్ 22న దేశమంతటా పాఠశాలల్లో,విద్యాలయాలలో ఘనంగా జరుపుకోవడం జరుగుతున్నది. అందులో భాగంగా సరస్వతి విద్యా మందిరంలో విద్యార్థులకు ప్రాజెక్ట్ వర్క్ కల్పించగా విద్యార్థులు పోటీ తత్వము తో తమ పరిజ్ఞానం ఉపయోగించి తయారుచేసిన ప్రాజెక్ట్ ప్రతిరూపాలను ప్రదర్శనలో ఉంచగా అందులో ఏడవ తరగతికి చెందిన పుంజా.తులసికృష్ణ, మామడూరు.నందకిషర్ లు తయారుచేసిన పరికరం ప్రథమ స్థానంలో నిలిచింది. వారిని అధ్యాపక బృందం, తోటి విద్యార్థులు అభినందించినది.

# సజావుగా జరిగిన మండల సర్వసభ్య సమావేశం



**పామిడి మేజర్ న్యూస్:** మండల ప్రజాపరిషత్ కార్యాల యంలో మంగళవారం ఎంపీడీవో తేజోష్న ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం సజావుగా జరిగింది. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ జెఈ నాయక్ ను రామరాజుపల్లి సర్పంచ్ ముత్యాలరెడ్డి ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి గ్రామంలో డ్రైనేజీలు సరిగా నిర్మించలేదని తెలిపారు అలాగే అంగనవాడి గుత్తి డివిజన్ అధికారి మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టాలని దీనివల్ల ఆరోగ్యాన్ని రచించి చిన్న వయసులోనే మహిళలు అనారోగ్యంతో మృతి చెందుతున్నారని, వారికి జన్మించిన బిడ్డలు శారీరకంగా శక్తి హీనులుగా జన్మిస్తారని, బాల్య వివాహం చట్టరీత్యా నేరమని వాటిని నిర్మూలించే బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. పాఠశాలలో మిడ్ డే మీల్స్ లో భాగంగా నాసిరకం కోడిగుడ్లును ఇస్తున్నారని విద్యాశాఖ అధికారిని నిలదీశారు. పామిడి పట్టణంలోని ఎస్సీ హాస్టల్ రాత్రివేళ మందు బాబులకు నిలయమైందని, విద్యార్థులకు వారి వల్ల తీరని సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. ఇలాగే అన్ని శాఖల అధికారులను సంబంధించిన లోపాల గురించి ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మురళీమోహన్ రెడ్డి,ఎంపీడీవో తేజస్నా, తహసిల్దార్ షర్మిల, అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు, ఎంపీటీసీలు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామంతో శరీర సమస్యలు దూరం

**పామిడి మేజర్ న్యూస్ :** దినచర్యలో భాగంగా ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల మానసికంగా, శారీరకంగానూ సమస్యల పరిష్కారం లభించునని,వైద్యులు మహేష్ కుమార్, వెంకటరమణ తెలిపారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల రెవెన్యూ శాఖకు సంబంధించిన ఆర్ ఐ, సర్వేర్లు,వీఆర్వోలు, వీఆర్ఏలు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్న. ఈ యొక్క ఆరోగ్య కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ షర్మిల,డిప్యూటీ తహసిల్దార్ రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు రెవెన్యూ అధికారులు,సిబ్బంది రైతులు ప్రజల సమస్యలతో ఒత్తిడిలకు సతమతమవుతూ ఉంటారని, వాటన్నిటికీ పరిష్కారం ప్రతి ఒక్కరూ గంటపాటు వ్యాయామం చేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. దీనివల్ల శరీరంలోని నొప్పులు తోపాటు సర్వరో గాలు మటుమాయమైతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ షర్మిల, డిప్యూటీ తాసిల్దార్ రామకృష్ణ, వైద్యులు మహేష్ కుమార్, వెంకటరమణ,ఆర్ ఐ గాయత్రి, వీఆర్వోలు, సర్వేలు, వీఆర్ఏలు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ చుట్టూ చెత్త - నిబంధనలు గాలికి వదిలేస్తారు



**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ :** నగరంలో ట్రాన్స్ఫార్మర్ చుట్టుప క్కల ప్రాంతాలలో చెత్తతో నిండి పోయి అత్యంత అధ్వాన్నంగా పరిస్థితి తయారయింది. ప్రధానం గా నిబంధనల ప్రకారం ఎలాంటి చెత్తాచెదారం లేకుండా ట్రాన్స్ఫార్మ ర్ చుట్టుపక్కల ప్రమాణాలను పాటించాల్సి ఉంది. దీంతో చుట్టుపక్కల నివసిస్తున్న వారు ప్రాణాలను అరచేతిలో పట్టుకుని జీవించే పరిస్థితి నెలకొంది. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయంతో గడుపుతున్నారు.

# అంగన్వాడి పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** రాయదుర్గం ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడి కార్యకర్తలు మరియు ఆయాల పోస్టులకు అర్హత కలిగివున్న అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని రాయదుర్గం ప్రాజెక్టు సిడిపిఓ పద్మావతి తెలిపారు. **ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు :** రాయదుర్గం మండలం చదంబ దొడ్డి గ్రామంలో అంగన్వాడీ వర్కర్ పోస్టు 1 అలాగే అంగన్వాడి ఆయాల పోస్టులు డి హీరో హాల్ మండలంలో ఓ.సి.ఒకటి మురడి గొల్లల దొడ్డి బి.సి. -డి ఒకటి నేత్రపల్లి -2 ఓ.సి. కించనపల్లి -2 బి.సి.-డి ఒకటి తిమ్మాలా పురం బి.సి.-బి ఒకటి పోస్టులు ఖాళీ ఉన్నాయని ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని అభ్యర్థులు వివాహితులై మరియు స్థానిక నివాసం అయి ఉండాలని అభ్యర్థులు 21 సంవత్సరములు నుండి 35 సంవత్సరం లోపల ఉండాలని మరిన్ని వివరాల కొరకు సంబంధిత ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వారి కార్యాలయంలో సంప్రదించాలని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.

# అసాంఘిక కార్యకలాపాలకు నిలయం డి.3 విద్యుత్ శాఖ

**కార్యాలయంలో అసాంఘిక కార్యకలాపాలు**

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**



**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ :** నగరంలోని బళ్లారి బైపాస్ రోడ్డులో ఉన్న విద్యుత్ శాఖ డి.3 కార్యాలయం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. చీకటి పడితే యథేచ్ఛగా మందు బాబులకు అడ్డగా మారింది. ఎటు చూసినా మద్యం సీసాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా ఉన్నతాది, కారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోకపోవడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా ఇక్కడి అధికారులు ఉన్నతాధికారుల కు మాములు అందిస్తున్నారని అందుకోసమే వారు ఏ మాత్రం పట్టించుకోకుండా వ్యవహారం మరింత దిగజారింది అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# సాయి ట్రస్ట్ ద్వారా వనజ నేత్రదానం



**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** అనంతపురం: కమల నగర్‌కు చెందిన కీర్తిశేషులు వెంకట నరసయ్య సతీమణి శ్రీమతి టి. వనజ (72) మృతి చెందగా, సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆమె నేత్రదానం జరిగింది. కుమారుల అనుమతితో ఎల్.వి. ప్రసాద్ ఆసుపత్రి ప్రతినిధులు రెండు నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. ఈ నేత్రదానంతో ఇద్దరికి చూపు కలగనున్నట్లు సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ రాఘవేంద్ర విజయ భస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# యాజమాన్య పద్ధతులు పాటించడంతోనే అధిక దిగుబడులు

**- ఏవో వెంకట కుమార్**




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మొక్కజొన్న సాగులో రైతులు సరైన యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారానే .. మంచిది దిగుబడులు సాధించవచ్చునని అనంతపురం రూరల్ ఏవో వెంకట్ కుమార్ తెలియజేశారు. మంగళవారం అనంతపురం రూరల్ మండలం ఆలమూరు, కట్టకిందపల్లి గ్రామాల్లో రైతులు సాగుచేసిన మొక్క జొన్న పొలాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ఏవో ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మొక్కజొన్న సాగులో రైతులు అవలంబించా ల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. మొక్కజొన్న పంటకు ఆశిస్తున్న తెగుళ్లు, వాటి నివారణకు ఎలాంటి క్రిమిసంహారక మందులు వాడుతున్నారని రైతులను అడిగి తెలుసుకున్నారు. మొక్కజొన్నలోకాండం తొలుచు పురుగు వచ్చే అవకాశం ఉన్నందున నివారణకు గాను 4జి గుళికలు మొక్క సుడిలో వేయాలని రైతులకు ఏవో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


# పాలన పట్టని పాలకులు!!

**▸▸ మొదటి పేజీ తరువాయి**

విత్తుకున్నారు వీటికి అవసరమైన యూరియా రైతులకు అందుబాటులోకి తీసుకు రావలసిన వ్యవసాయ శాఖ సమావేశంలో అడిగే వారు లేక ఆ ఊసే ఎత్తలేదు. ఇలాగే పలు సమస్యలకు అడిగే వారు లేకపోవడంతో అధికారులు కేవలం నామమాత్రపు అభివృద్ధి వినిపించి సమావేశాన్ని ముగించారు. ఈ సమావేశానికి ఎంపీపీ శ్రీదేవి అధ్యక్షత వహించగా తాసిల్దార్ ఉషారాణి ఎంపీడీవో బారెన్ సాహెబ్ జడ్పిటిసి భాస్కర్ రెడ్డి హాజరయ్యారు

చేస్తున్నదే గోబెల్స్ ప్రచారం.. ఆపై అబద్ధపు ప్రకటనలు.. అంతకుపై అక్రమ అడ్మిషన్లు..

# ఎస్ఆర్ గోబెల్స్ ప్రచారానికి కోట్ల రూపాయలు..






అబద్ధపు ప్రకటనలు.. అక్రమ అడ్మిషన్లు...
ఇన్సెంటివ్ ల విషయంలో తెగని పంచాయితీ...

## చక్రం తిప్పుతున్న లేడీ బాస్..

విద్యా ప్రమాణాలను మూలనపడేసి అక్రమ అడ్మిషన్ లే లక్ష్యంగా చెలరేగిపోతున్న ఎస్ఆర్ విద్యాసంస్థలపై ఇంటర్ బోర్డ్ అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోతే అబద్ధపు ప్రకటనలకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు నష్టపోవాల్సి వస్తుందని విద్యావేత్తలు అంటున్నారు.

కర్నూలు నుండి అనంతపురం కు వలస వచ్చిన ఎస్ ఆర్ విద్యాసంస్థలు విద్యా బోధనలో ప్రమాణాలను అటుంచి.. కేవలం అడ్మిషన్ల పైనే దృష్టి సారించడం తో బోధన బోధనేతర సిబ్బంది తోపాటు పి.ఆర్.ఓ ల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. పాఠశాల స్థాయి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉన్న ఈ విద్యాసంస్థల్లో వివిధ తరగతులకు సంబంధించి ప్రతి సంవత్సరం దాదాపు 2000 వరకు అడ్మిషన్లు జరుగుతుంటాయి. ఇక.. మసిపూసి మారేడు కాయ చేస్తూ జేఈఈ మెయిన్స్, నీట్, ఐఐటి, ఎంసెట్ వంటి కేటగిరీలను విభజిస్తూ ఒక్కో అడ్మిషన్ కి రూ. 2000, 3000, 5000, 6000 వరకు కూడా ఎస్ ఆర్ విద్యాసంస్థల యాజమాన్యం ఇన్సెంటివ్ ఇస్తోంది.

అనంతపురం విద్య మేజర్ న్యూస్

ప్రతీయేట జరిగే 2000 అడ్మిషన్లకు కోటి రూపాయలు ఇన్సెంటివ్ల రూపంలోనే చెల్లిస్తోంది ఈ సంస్థ. ఇంత పెద్ద మొత్తంలో ఇన్సెంటివ్ ముసుగులో కమిషన్లకు అలవాటుపడ్డ బోధన, బోధ నేతర సిబ్బంది, పి ఆర్ ఓ లు గ్లోబెల్స్ ప్రచారానికి తెరదీశారు. విద్యా సంవత్సరం ముగసకముందే అబద్ధపు ప్రకటనలతో అక్రమ అడ్మిషన్లు మొదలుపెట్టాయి. ఇప్పటికే 200 కు పైగా అడ్మిషన్లు పూర్తి చేసినట్లు విశ్వసనీయ వర్గాలు అంటున్నాయి. ఎస్ ఆర్ విద్యాసంస్థల్లో చక్రం తిప్పుతున్న లేడీ బాస్.. ఎస్ ఆర్ విద్యాసంస్థల్లో ఓ లేడీ బాస్ చక్రం తిప్పుతోంది. మే మాసంలో మహిళా మణుల సిగపట్ల తో ఒకరిపై ఒకరు చేసుకున్న పరస్పర ఆరోపణలు ఎస్సార్ విద్యాసంస్థల డొల్లతనాన్ని బయటపెట్టాయి. ప్రస్తుతం ఓ లేడీ బాస్ అడ్మిషన్ల విషయంలో చక్రం తిప్పుతుండడంతో అదేవిధంగా సంస్థలో పనిచేస్తున్న మరికొందరు వ్యతిరేకత సైతం వ్యక్తం చేస్తున్నారు. సంస్థ ఇచ్చే ఇన్సెంటివ్ ల విషయంలో ఈమె పెత్తనం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. చేస్తున్నదే గోబెల్స్ ప్రచారం.. ఆపై అబద్ధపు ప్రకటనలు.. అంతకు పై అక్రమ అడ్మిషన్లు. విద్యా ప్రమాణాలను మూలనపడేసి అక్రమ అడ్మిషన్ లే లక్ష్యంగా చెల్లరేగిపోతున్న ఎస్ఆర్ విద్యాసంస్థలపై ఇంటర్ బోర్డ్ అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోతే అబద్ధపు ప్రకటనలకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు నష్టపోవాల్సి వస్తుందని విద్యావేత్తలు అంటున్నారు.

## సెయింట్ ఆన్స్ పాఠశాలలో బాలయేసు జన్మదిన వేడుకలు..

### అలరించిన విద్యార్థుల నృత్య, నాటకాల ప్రదర్శన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం కళ్యాణదుర్గం రోడ్డులోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు ప్రిన్సిపల్ సిస్టర్ సెల్వా మేరీ ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పశువులు పాకలో బాల యేసును ముఖ్య అతిథులుఫాదర్ సతీష్ , ఫాదర్ శేఖర్ దర్శించుకున్నారు. అనంతరం బాల యేసు జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సిస్టర్ సెల్వా మేరీ యేసుప్రభు జన్మదిన ప్రాముఖ్యలోని కొన్ని ప్రశ్నలను విద్యార్థులను అడగగా.. సమాధానాలు విద్యార్థులు సమాధానాలు చెప్పిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రదర్శించి నాటకంలో రాజుగా సోహెల్, జ్ఞానులుగా- పార్థు, మరియమ్మగా- పూర్విక జోసెఫ్ గా -దీక్షిత ,దేవదూతగా -తస్లింభానులు పుట్టినాడు బాల యేసు అంటూ 9వ తరగతి బాలురు , దేవ దూతలుగా చిన్ని చిన్నారులు ఎంతో మంది పిల్లలు ప్రదర్శించిన నృత్య నాటకాలు ప్రతి ఒక్కరిని ఎంతో అలరించాయి. క్రిస్మస్ వేడుకలు సందర్భంగా విద్యార్థుల ఆట పోటీలు నిర్వహించి ప్రతిభను గుర్తించి బహుమతి అందజేశారు. అనంతరం క్రిస్మస్ ప్రాముఖ్యత, సందేశాన్ని ముఖ్య అతిథులు, ప్రిన్సిపల్ సిస్టర్ మేరీ విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమములో విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## శ్రీ రంగాపురం గ్రామంలో చింత చెట్లు వేలం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామపంచాయతీకి చెందిన చింత చెట్లను పంచాయతీ కార్యదర్శి ఎస్ గీత మరియు గ్రామ నాయకులు ఆధ్వర్యంలో చింత చెట్ల వేలంపాట నిర్వహించడం జరిగింది. శ్రీరంగాపురం గ్రామానికి చెందిన సిద్దయ్య ఎనిమిది వేల రూపాయలకు వేలంపాటలో చింత చెట్లను దక్కించుకోవడం జరిగింది.

## వైసీపీది ఉన్మాదం.. అమానుషం!

▸▸ మొదటి పేజీ తరువాయి






గురవటం చూస్తుంటే సమాజం ఎటుపోతోందోనన్న ఆందోళన చెందే పరిస్థితి మేధావి వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంత జరుగుతున్న పోలీస్ యంత్రాంగం చూసి చూడనట్లు వివరించడం వల్ల విమర్శల సుడిగుండంలో మునిగితేలుతోంది. సామాజిక మధ్యమాలు విపరీతంగా జంతుబలులు రక్తార్పణాలు ట్రోల్ చేస్తున్నడంతో పోలీసు యంత్రాంగం మరుసటి రోజు నిద్ర మత్తు వదిలి కేసుల వైపు వెళ్ళింది.

**రెచ్చిపోయిన వైసీపీ శ్రేణులు..** వైయస్ జగన్ జన్మదిన సందర్భంగా ఉమ్మడి అనంత జిల్లాలో వైసీపీ శ్రేణులు చేసిన అరాచకం అంత ఇంతా కాదు. అన్ని వర్గాల ప్రజలు చీదరించుకునేలా వైసిపి నాయకులు రెచ్చిపోయారు. అనాగరికంగా వ్యవహరిస్తూ ఉన్మాదుల మారిపోయారు. జగన్ పై ఉన్న అభిమానం ఇతరులను అసహ్యించుకునేలా చేయడంతో... ఆ సన్నివేశాన్ని చూసినవారు ఇదేనా వైసీపీ సిద్ధాంతం అంటే అని ముక్కున వేలు వేసుకొని పరిస్థితి ఉమ్మడి అనంత జిల్లాలో ఆదివారం చోటు చేసుకుంది. హిందూపురం లో వైసీపీ నాయకులు టిడిపిని రెచ్చగొట్టే విధంగా చేస్తూ 2029 ఎన్నికలలో 25 సీట్లు గెలుపుకు చేరుకోగానే రఫ్ఫా రఫ్ఫా నరుకుతామంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం పలువురిని ఆందోళన కలిగిస్తోంది. ఈ వ్యాఖ్యలు పోలీస్ యంత్రాంగం సీరియస్ గా పరగనించగా, స్థానిక కూటమి నాయకులు ఇక్కడ జరుగుతున్న అరాచకాన్ని ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లడానికి తమ్ముళ్లు సన్నద్ధమైనట్టు తెలుస్తోంది.

**జంతు బలులతో జగన్ ఫ్లెక్సీకి రక్తార్పణం...** ధర్మవరం పట్టణంలోని పోతుకుంట రోడ్డు నందు గల బహిరంగ ప్రదేశంలో జగన్ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి వేట కొడవళ్ళు పట్టుకొని రఫ్ఫా రఫ్ఫా అంటూ పొట్టేలును నరికి రక్తం చిందిస్తున్న పొట్టేలును ఎత్తుకొని జగన్, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ఫ్లెక్సీలకు రక్షార్పణం చేయడం ఆ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చూసిన ఎందరో భయకంపితులయ్యే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికీ ఆ ప్రదేశానికి వెళ్లాలంటే పడే పరిస్థితి ధర్మవరం ప్రజల్లో నెలకొంది. ఆ సన్నివేశం చూసిన స్థానికులు సమాజం ఎక్కడికి పోతుంది అంటూ నిట్టూరుస్తున్నారు. అంతటితో ఆగని వైసీపీ శ్రేణులు వేటకొడవలిను పైకి ఎత్తి కూటమి నాయకులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం పలువురిని ఆందోళనకు గురిచేస్తోంది.

రామగిరి మండలం పోలేపల్లి లో కొందరు వైసీపీ నాయకులు ఆదివారం రాత్రి కేక్ కట్ చేసి రఫా రఫ్ఫా అంటూ కేకలు వేశారు. గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేశారు. వారి అరాచకాలు భరించలేక ఎట్టకేలకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు వైసిపి నాయకులు కార్యకర్తలు పట్టుకొని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఫ్యాక్షన్ గ్రామమైన కనగానపల్లి మండలం భానుకోట గ్రామంలో బహిరంగ ప్రదేశాలలో గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేస్తూ వేట కొడవళ్లను పట్టుకుని పొట్టేలు బలి ఇస్తూ వారి అరుపులు కేకలకు భయపడి పరుగు తీసే పరిస్థితి గ్రామములో ఏర్పడింది. అరాచకాలు సృష్టించిన వైసీపీ నాయకులను అదుపులోకితీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహమ్మద్ రిజ్వాన్ తెలిపారు. అనంత జిల్లాలోని బొమ్మగానిపల్లి విడపనకల్లులో జగన్ ఫ్లెక్సీల ముందు బహిరంగ ప్రదేశాలలో వైసీపీ ఉన్మాదులు రెచ్చిపోయి పలు పొట్టేలను బలి ఇచ్చి జగన్ ఫ్లెస్ కి రక్తాభిషేకం చేశారు. రాష్ట్ర పోలీసు యంత్రాంగం సీరియస్గా పరిగణించడంతో ఆయా జిల్లాల పోలీసుల్లో కదలిక వచ్చి కేసులకు ఉపక్రమించే పరిస్థితి ఏర్పడింది.

## సిఐ శ్రీకాంత్‌కు పరామర్శ..

**స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్,జనసేన పార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి**



**అనంతపురం సిటీ మేజర్ న్యూస్** : ఓ అదాంతకుడి దాడిలో కత్తిపోటుకు గురైన అనంతపురం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ ను జనసేన రాష్ట్ర కార్యనిర్వాహన ప్రధాన కార్యదర్శి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్, జనసేన పార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి లు మంగళవారం నగరంలోని సీఐ శ్రీకాంత్ స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకొని యధావిధిగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. శాంతిభద్రతలు సంరక్షించే పోలీసుల విషయంలో ఇలాంటి దాడులు జరగడం తీవ్ర ఆక్షేపనీయమన్నారు.

### పోలీసుశాఖ ప్రతిష్ట పెంచేలా

# విధులు నిర్వర్తించాలి

### హెూంగార్డ్స్ కమాండెంట్ మహేష్ కుమార్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** పోలీసుశాఖ ప్రతిష్ట పెంచేలా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని రాయలసీమ రీజియన్ ఇన్చార్జి హెూంగార్డ్స్ కమాండెంట్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా పోలీస్ పర్యట మైదానంలో జరిగిన కార్యక్రమంలో మహేష్ కుమార్ మాట్లాడుతూ.. ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఎప్పుడూ గుర్తు చేసుకుంటూ ఉండాలని, హెూంగార్డ్స్ ల దైనందిన విధులు సవాళ్లతో కూడుకున్నవేనన్నారు. ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యాంగా ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వర్తించడానికి వీలవుతుందన్నారు. విధుల్లో నైపుణ్యాన్ని బాగా మెరుగుపరుచుకోవాలని, పలు మెళకువలు సూచించారు. ప్రయాణాలలో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ లు రెన్యువల్ అవుతున్నాయా లేదా చూసుకొంటూ ఉండాలని, ఏదైనా సమస్య వస్తే సబ్ డివిజన్ ఇంచార్జ్ ల ద్వారా పరిష్కారం పొందాలని, లేదా ఆర్ఐ గారికి సమస్యను తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం దర్బార్ నిర్వహించి హెూంగార్డుల సమస్యలు, తెలుసుకున్నారు.

### జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా

## ప్రథమ బహుమతి అందుకున్న: బి. కుసుమ



**గుడిబండ మేజర్ న్యూస్:-** మహాత్మ జ్యోతిబా బాలికల పాఠశాల గుడిబండ లో చదువుతున్న బి . కుసుమ కు వినియోగదారుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వకృత్వ పోటీలో జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి మరియు మండల స్థాయిలో ప్రథమ స్థానం రావడం జరిగింది బహుమతిని పుట్టపర్తిలో జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి అందజేయడం జరిగింది విద్యార్థిని కుసుమ ను పాఠశాల ప్రిన్సిపాల్ మేడం ఆర్ వరలక్ష్మి మరియు ఎస్ఎంసి కమిటీ చైర్మన్ జగదీష్ ఉపాధ్యాయ బృందం అభినందించారు మరియు తల్లిదండ్రులు ఆనంద వ్యక్తం చేశారు.

## కదిరి డిపో ఎడిసిలకు ముగ్గురికి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్లకు పదోన్నతి





**కదిరి, మేజర్ న్యూస్:** గత దీపావళి కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన పదోన్నతుల గ్రీన్ సిగ్నల్ కు మంగళవారం కదిరి డిపో నందు అసిస్టెంట్ డిపో క్లర్క్ గా పనిచేయుచున్న ముగ్గురికి ఏకంగా తనిఖీ అధికారులు గ్రేడ్ 3 పదోన్నతి పొందారు. వీరిలో బి.ఉత్తన్న, సాయినాథ్,పి.షామీర్ ఖాన్ లకు పదోన్నతి పొందారు. ఏకంగా కదిరి డిపో కు పెద్ద ఎత్తున పదోన్నతులు కల్పించి, కదిరి డిపో కే కేటాయించినందుకు రీజినల్ మేనేజర్ మధుసూదన్, డిపో మేనేజర్ బి.మైనుద్దీన్ లకు కదిరి డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు ఎన్.వి.రమణ, ఎస్.బైరిఎస్, బైరిశెట్టి, అశ్వర్థమయ్య, ఓబులేసు, రామకృష్ణ, లక్ష్మీనారాయణ తదితరులు ధన్యవాదాలు తెలిపారు. తమకు పదోన్నతికి కల్పించి, కదిరి డిపో కే కేటాయించిన అధికారులు ధన్యవాదాలు తెలిపారు.

### శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే

## చట్టపరమైన చర్యలు తప్పవు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి హెచ్చరించారు.. మేజర్ న్యూస్ తో ఆయన మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.. మండలంలోని ప్రజలు ద్విచక్ర వాహనదారులు శిరస్త్రానం ధరించాలన్నారు.

# మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించాలి

### జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్




**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** మహిళల విన్నూత్న కార్యక్రమాలతో వ్యాపార వేత్తలుగా రాణించాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మహిళా సంఘ సభ్యులకు సూచించారు. మంగళవారం పుట్టపర్తిలోని సాయి ఆరామంలో శ్రీ సత్యసాయి జిల్లా సమాఖ్య 4 వ వార్షిక మహాజన సభ నిర్వహించారు. మహిళా సంఘాల ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంస్థలను మరింతగా ఏర్పాటు చేయాలని, ఉమ్మడి కొనుగోళ్లు, ఉమ్మడి అమ్మకాలు, ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన ద్వారా వ్యాపార వృద్ధి సాధించాలని సూచించారు. జీవనోపాధి రంగంలో బయోచార్, సూర్య ఘర్ (సోలార్ ఎనర్జీ), బయో వెస్ట్ నిర్వహణ, వక్క చెట్లతో ప్లేట్లు తదితర వస్తువుల తయారీ, జూట్ ఉత్పత్తులు వంటి విన్నూత్న కార్యక్రమాలపై దృష్టి పెట్టాలన్నారు. మహిళా సంఘాల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని భరోసా ఇచ్చారు. డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య మాట్లాడుతూ విన్నూత్న కార్యక్రమాల ద్వారా మహిళల జీవన ప్రమాణాల పెంపుకు కృషి చేస్తున్నామన్నారు. పోషణ వనిత, వాణిజ్య వనిత, అక్షర వనిత వంటి కార్యక్రమాలను జిల్లా సమాఖ్య అనుమతితో ఈ సంవత్సరం ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. పెనుకొండ ఎంపీడీవో నరేష్ బయోచార్, సూర్య ఘర్ కార్యక్రమాల్లో మహిళా సంఘాలు ఎలా లబ్ధి పొందవచ్చో వివరించారు. కార్యక్రమంలో 32 మండలాల నుండి మండల సమాఖ్య పదాదికారులు, డీపీయమ్ లు సత్యనారాయణ, రామమోహన్ లు పాల్గొన్నారు.

### లేపాక్షి అటవీ ప్రాంతంలో

# డ్రోన్లతో పరిశీలన



**హిందూపురం, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పోలీసులు నిఘా పెట్టారు.లేపాక్షి పరిసర అటవీ ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేసేందుకు పోలీసు శాఖ ప్రత్యేక డ్రోన్ పర్యవేక్షణ నిర్వహించింది. అటవీ ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అక్రమ కార్యకలాపాలు, ప్రజా భద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితుల ను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియో గిస్తూ ఈ డ్రోన్ ఆపరేషన్ను చేపట్టి నట్లు సీఐ జనార్ధన్ తెలిపారు.మంగళవారం డ్రోన్ ద్వారా అటవీ ప్రాంతంలో భౌగోళిక పరిస్థితులు, మార్గాలు, చెరువులు, అనుమానాస్పద గా కనిపించే చలనాలను రికార్డు చేయడం జరిగింది.పోలీసు అధికారుల సమాచారం ప్రకారం, ఇటువంటి డ్రోన్ పర్యవేక్షణలు తరచుగా నిర్వహించడం ద్వారా మండలం లో నేర కార్యకలాపాలను అరికట్టడం లో పెద్దగా ఉపయోగపడుతుందని, ప్రజలు ఎటువంటి అనుమానాస్పద చలనం గమనించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని పోలీసులు కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై , స్థానిక పోలీసు సిబ్బంది, సాంకేతిక బృందాల సభ్యులు పాల్గొన్నారు.

# గర్భిణీపై దాడికి పాల్పడిన వైసీపీ కార్యకర్త అరెస్టు

- ముద్దాయికి కదిరి పోలీసులు స్పెషల్ ట్రీట్మెంట్
- ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా గట్టి చర్యలు
- కదిరి డి.ఎస్.పి శివనారాయణ స్వామి



**కదిరి, మేజర్ న్యూస్ :** ఈనెల 21న జగన్మోహన్ రెడ్డి బర్త్ డే సందర్భంగా గర్భిణీ మహిళపై దాడికి పాల్పడిన వైసీపీ కార్యకర్త అజయ్ దేవను అరెస్టు చేసి కదిరి పోలీసులు స్పెషల్ స్టేట్మెంట్ ఇచ్చారు. మంగళవారం కదిరి రూరల్ సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కదిరి డీఎస్పీ శివన్నారాయణ స్వామి వివరాలను వెల్లడించారు. తనకల్లు మండలం ముత్యాలవారిపల్లి గ్రామానికి చెందిన అజయ్ దేవ, అతని తండ్రి అంజనప్పలు జగన్మోహన్ రెడ్డి బర్త్ డే సందర్భంగా ఇంటి ముందు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చారని, ఆ సమయంలో పెద్ద శబ్దాలు రావడం తో గర్భిణీ మహిళా ఆయన సంధ్యారాణి ఇక్కడ టపాసులు పేల్చవద్దని పేర్కొందని, దీంతో అజయ్ దేవ గర్భిణీ మహిళపై కట్టేతో దాడికి పాల్పడినట్లు తెలిపారు. ఆపై ముద్దాయి పారిపోయినట్లు పేర్కొన్నారు. తనకల్లు ఎస్సై గోపి ఈనెల 22న గర్భిణీ మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. మంగళవారం ముద్దాయిని తనకల్లు మండలంలోని కదిరి –మదనపల్లి జాతీయ రహదారిపై బీటీ క్రాస్ వద్ద మహాజరుదారుల సమక్షంలో అరెస్టు చేయడం జరిగిందన్నారు. గర్భిణీ మహిళపై రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కావడంతో కదిరి డి.ఎస్.పి శివనారాయణ స్వామి ఆధ్వర్యంలో రూరల్ సీఐ నాగేంద్ర ఆధ్వర్యంలో ముద్దాయి కి పోలీసులు స్పెషల్ ట్రీట్మెంట్ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటన చోటు చేసుకోకుండా కఠిన చర్యలు చేపట్టారు. కదిరి పట్టణంలోని ప్రధాన వీధుల్లో ముద్దాయిని సిఐ ఆధ్వర్యంలో నడిపించుకుంటూ వెళ్లారు. ముద్దాయి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. విలేకర్ల సమావేశంలో డిఎస్పీ తో పాటు కదిరి రూరల్ సీఐ నాగేంద్ర, తనకల్లు ఎస్సై గోపి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ రాజరాజేశ్వరి దేవి హెూమం



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామంలో వెలిసిన శ్రీ విప్లమలై లక్ష్మీనరసింహస్వామి దేవాలయం విశ్వమాత ఆశ్రమంలో మంగళవారం శ్రీ రాజరాజేశ్వరీ దేవి హెూమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు శ్రీరామ్మూర్తి స్వామీజీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉదయం సుప్రభాత సేవ పంచామృతాభిషేకం పుష్పాలంకరణ మహా మంగళహారతి తీర్థప్రసాద్ వినియోగం గావించారు అనంతరం విశ్వమాతాశ్రమంలో ఏర్పాటు చేసిన హెూమ మంటపంలో మండపంలో శ్రీ రాజరాజేశ్వరీ దేవి హెూమం నిర్వహించారు మహిళలు 105 మంది మహిళలతో ఏర్పాటుచేసిన సామూహిక లలిత సహస్రనామ పారాయణ గావించారు అనంతరం పూర్ణాహుతి మహా మంగళహారతి తీర్థప్రసాద్వినియోగం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బి అండ్ తిప్పేస్వామి ఉపాధ్యక్షులు ధర్మన్న కోశాధికారి ఎస్సారెస్ సత్యనారాయణ జిఎం నర్సింలు కార్యదర్శి గురు రాఘవేంద్ర ప్రసాద్ కమిటీ సభ్యులు గుర్నాథరెడ్డి రామిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## "గుంతకల్లు-మార్కాపురం మధ్య త్వరలో కొత్త రైలు"

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ గుంతకల్లు–మార్కాపురం–గుంతకల్లు మధ్య కొత్తగా రైలుసర్వీసులను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ఓప్రకటనలో తెలిపింది. గుంతకల్లు నుంచి మార్కాపురం వెళ్ళే నంబర్ 57407 పాసింజర్ రైలు ప్రతిరోజూ సాయంత్రం 05:30 గంటలకు గుంతకల్లు నుంచి బయలుదేరి నంద్యాలకు రాత్రి 08:30/35, మార్కాపురంకు అదేరోజు రాత్రి 11:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో మార్కాపురం నుంచి గుంతకల్లు వెళ్ళే నంబర్ 57408 పాసింజర్ రైలు మార్కాపురం నుంచి తెల్లవారుజామున 04:30 బయలుదేరి నంద్యాలకు ఉదయం 07:20/25, గుంతకల్లుకు అదేరోజు ఉదయం 10:30 గంటలకు చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైలుసర్వీసులు మద్దికెర, పెండెకల్లు, డోన్, రంగాపురం, బేతంచర్ల,పాణ్యం, నంద్యాల, గాజులపల్లి, దిగువమెట్ట, సోమిదేవిపల్లి, జగ్గంభోట్ల కృష్ణాపురం ( జె బి కె ), కంబం, తర్లుపాడు స్టేషన్లలో నిలుస్తాయి.

# ప్రజలకు అవసరమైన పనులకు నిధులు ఖర్చు చేయాలి

**- 15వ ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలి**

**- మండలాల అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** :పంచాయతీల్లో 15వ ఆర్థిక సంఘం నిధులు ఇష్టానుసారం ఖర్చుపెట్టి.. ఖజానా ఖాళీ చేసే ప్రయత్నాలు చేయవద్దని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మంగళవారం రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాల ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శిలతో సమావేశం నిర్వహించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల గురించి సమీక్ష చేశారు. నిధులు ఎంత మేర వచ్చాయి... ఇప్పటివరకు ఎంతవరకు ఖర్చు చేశారన్న విషయాల గురించి ఆరా తీశారు. ఏ ఏ పనులకు ఎంత నిధులు వినియోగిస్తున్నారన్నది ఎమ్మెల్యే సునీత తెలుసుకున్నారు. ప్రస్తుతం గ్రామాలకు 15వ ఆర్థిక సంఘం నిధులు వచ్చిన నేపథ్యంలో కొందరు సర్పంచులు ఇష్టానుసారంగా నిధులు వినియోగం చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. ఇలాంటి వాటిని ఎంపీడీవోలు అడ్డుకోవాలని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులు మాత్రమే చేయాలని.. ముఖ్యంగా శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి రూపాయికి ఆధారాలు ఉండాలని ఆమె ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, తక్షణమే చేపట్టాల్సిన పనులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడు నిధుల దుర్వినియోగానికి పాల్పడితే భవిష్యత్తులో ఇబ్బందులు పడాల్సి వస్తుందని.. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ప్రస్తుతం ఉన్న సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండలాల ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో ఉన్న ఆత్మసంతృప్తి మరే రంగంలో లేదు

**రైతు దినోత్సవం రోజున వ్యవసాయ క్షేత్రంలో పరిటాల సునీత**

**వివిధ పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే సునీత**



రామగిరి మేజర్ న్యూస్ వ్యవసాయంలో ఉన్న సంతృప్తి మరే రంగంలోనూ లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా వెంకటాపురంలోని వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఉదయం 7గంటలకే చలిలో వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. అప్పుడే పనుల్లోకి వస్తున్న వ్యవసాయ కూలీలను ఆప్యాయంగా పలుకరించారు. వారితో మమేకమై వివిధ రకాల పంటల సాగును పరిశీలించారు. వేరుశనగ, పచ్చిమిర్చి, చీనీ, టమోటా, వంకాయ, సొరకాయ, ముల్లంగి, బంతి పూల సాగును, దిగుబడిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు, కోట్ల మంది ప్రజల జీవనానికి రైతే వెన్నెముక అన్నారు. రైతుల సంక్షేమం, హక్కుల కోసం పాటుపడిన భారతదేశ 5వ ప్రధానమంత్రి, ""భారతదేశపు రైతుల విజేత"" గా గుర్తింపుపొందిన చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం డిసెంబరు 23న జాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. అనంతపురం జిల్లాలో వ్యవసాయం అంటే ఎంత కష్టంగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఇలాంటి చోట రైతులు ఓ వైపు ప్రకృతికి మరోవైపు కష్ట, నష్టాలకు ఎదురొడ్డి వ్యవసాయం చేస్తున్నారన్నారు. వీరికి కూటమి ప్రభుత్వం ఎంతో సహకారం అందిస్తోందన్నారు. అన్నదాత సుఖీభవతో పాటు డ్రిప్పు, స్ప్రింక్లర్లు, విత్తన రాయితీలు అందిస్తున్నట్టు చెప్పారు. మొదటి నుంచి తమది వ్యవసాయ కుటుంబం అని.. రాజకీయాల్లోకి రాకముందు ప్రతి రోజు పొలాల్లో సమయం గడిపేవారమని గుర్తు చేసుకున్నారు. వ్యవసాయంలో ఉన్న ఆనందం మరెందులో లేదన్నారు. ప్రజలకు ఆహారాన్ని అందిస్తున్న ప్రతి రైతుకు ఆమె రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# సేవా సందేశంతో పిన్నదరికి సింగపూర్ బృందం

**- బంతిపూలతో ఘన ఆహ్వానం**



**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** పిన్నదరి గ్రామంలో మంగళవారం సత్యసాయి సేవా గ్రూప్ – సింగపూర్ బృందానికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామాన్ని సందర్శించేందుకు విచ్చేసిన సింగపూర్ బృందాన్ని సంప్రదాయ పద్ధతుల్లో ఆతిథ్యంగా ఆహ్వానించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనంతపూర్ నుంచి వచ్చిన ప్రత్యేక సన్నాయి మేళంతో గ్రామ వాతావరణం పండుగ వాతావరణాన్ని తలపించింది. గ్రామంలోని చిన్నపిల్లలు, మహిళలు, పెద్దలు తమ పొలాల్లో పండిన బంతిపూలతో హారాలు తయారు చేసి వచ్చిన ప్రతి సభ్యుడికి పూలమాలలు వేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు. దారి పొడవునా బంతిపూలను చల్లుతూ, వారిపై జల్లుతూ గ్రామస్తులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. సత్యసాయి సేవా గ్రూప్ సింగపూర్ సభ్యులు మాట్లాడుతూ, "పిన్నదరి గ్రామానికి రావడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ గ్రామాన్ని అభివృద్ధి కార్యక్రమాల కోసం ఎంచుకోవడం గర్వంగా ఉంది" అని తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ, తమ గ్రామాన్ని ఎంపిక చేసి అభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు ముందుకు వచ్చిన సింగపూర్ సత్యసాయి సేవా బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఐక్యత, సేవాభావం, ఆధ్యాత్మిక విలువలను మరింత బలపరిచిందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

# చిన్న కదిరయ్య స్వామి హుండీ ఆదాయం రూ.8,70,825


**-అధికారుల సమక్షంలో లెక్కించిన ఆలయ కమిటీ సభ్యులు**




రాప్తాడు మేజర్ న్యూస్ :మండల పరిధిలోని మరూరు గ్రామంలో వెలసిన చిన్న కదిరయ్య స్వామి ఆలయ హుండీ లెక్కించే కార్యక్రమాన్ని మంగళవారం అధికారుల తాసిల్దార్ విజయ కుమారి, సిఐ శ్రీహర్ష సమక్షంలో కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు నిర్వహించారు . ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి స్వామివారి హుండీ ఆదాయాన్ని లెక్కిస్తామని మంగళవారం స్వామి వారి గుండె ఆదాయం లెక్కించగా రూ. 8,70,825 రూపాయలు వచ్చిందని ఈ ఆదాయంతో ఆలయంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కరుణాకర్ , వీఆర్వో సమర శేఖర్ , ఏఎస్ఐ హ్యూమన్ భాష , మహిళా కానిస్టేబుల్ జ్యోతి , గ్రామ పెద్దలు సాకే నారాయణస్వామి , నరేష్ , కమిటీ సభ్యులు కోనప్ప పెద్ద నరసింహులు , నరసింహులు, సీనప్ప గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# నేటి నుండి నీటి సరఫరా

**- మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 24వ తేదీ బుధవారం నుండి పట్టణంలో నీటి సరఫరా ఉంటుందని మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణానికి అవసరమైన త్రాగునీటిని పార్లపల్లి డ్యాం నుండి తంబాపురం వరకు, తంబాపురం నుండి తిక్క స్వామి నగర వద్ద ఉన్న ఫిల్ట రేషన్ ప్లాంట్ కు పెద్ద మోటర్ల ద్వారా గతంలో పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తంబాపురం వాటర్ వెస్ట్ వద్ద ఉన్న ఎంఎస్ మ్యాని ఫోల్డ్ చాలా సంవత్సరాలు కావడం వల్ల అవి బాగా దెబ్బతిని నీరు వృధాగా పోతుండేవని తెలిపారు. అందుకే ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వాటి స్థానంలో కొత్త ఎమ్మెస్ మ్యానుఫోల్డ్ తయారు చేసి మంగళవారం పూర్తి చేయడమైనది తెలిపారు. అందుకే ఈ నెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు అనగా మూడు రోజులపాటు పట్టణములో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని తెలిపారు. మరమ్మత్తులు, బిగింపులు పూర్తి అయినందున బుధవారము నుండి పట్టణములో నీటి సరఫరాను సరఫరా చేస్తామని వారు స్పష్టం చేశారు.

# ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు



గోరంట్ల, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టీచర్స్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ముగిశాయి. ప్రతి జిల్లా నుండి రాష్ట్ర స్థాయిలో ఆడటానికి సత్యసాయి జిల్లా నుండి 16మంది టీం సభ్యులతో కూడిన జట్టును ప్రకటించారు. ఇందులో భాగంగా గోరంట్ల మండలం నుండి రెగ్యులర్ ఆల్రౌండ్ ప్లేయర్ గా పాలసముద్రం మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం అశోక్, స్టాండ్ బై కెప్టెన్ గా వానవోలు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, స్టాండ్ బై బ్యాటర్ గా దిగువ గంగంపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు హనుమంతు రాష్ట్రస్థాయిలో ఆడబోయే జిల్లా టీమ్ కు ఎంపికయ్యారు. ఎంపికైన టీం సభ్యులకు మండల విద్యాశాఖ అధికారులు, టీమ్ మేనేజర్ దామోదర్ రెడ్డి, టీమ్ కోచ్ నాగరాజు, బాలు, రమేష్ రెడ్డి, సుభాష్, శ్రీనివాస్ రెడ్డి, సాయి మహేష్, నాగభూషణ, రవీంద్ర, శేషాద్రి, సత్యనారాయణ రెడ్డి, గంగరాజు, నరేష్, రాధరమణ మరియు మండల ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

# రెడ్డిపల్లిలో ఘనంగా పెద్దమ్మ దేవర మహోత్సవం



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో గ్రామదేవత పెద్దమ్మ తల్లి జాతర ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుండే ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్దమ్మ దేవర మహోత్సవాన్ని కుల మత భేదాలకు అతీతంగా నిర్వహించారు. ఆసాది వారిచే పెద్దమ్మ తల్లి కథను వినిపించి గ్రామంలో దేవర మహోత్సవాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. అనంతరం గ్రామంలో విందు ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమం అనంతరం గ్రామంలో పురవీధుల గుండా పెద్దమ్మతల్లి మూలవిరాట్ ను ఊరేగింపుగా నిర్వహించారు. పెద్దమ్మ తల్లి దేవర మహోత్సవాన్ని పురస్కరించుకొని అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామ పెద్దలు, బుక్కరాయసందం సర్కిల్ ఇన్స్పెక్టర్ పుల్లయ్య, పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

# కుంటిమద్ది రంగయ్యను పరామర్శించిన రామగిరి మండల టిడిపి నాయకులు..



రామగిరి మేజర్ న్యూస్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య అనంతపురం హాస్పిటల్లో చికిత్స పొంది గృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంలో మంగళవారం రామగిరి మండల టిడిపి నాయకులు రంగయ్యను పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిని గూర్చి ఆరా తీశారు. త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, బీసీ సెల్ అధ్యక్షులు చిత్తరంజన్, టిడిపి మండల యువ నాయకులు ఎల్ శ్రీధర్ నాయుడు ,మారుతి ప్రసాద్, జై చంద్ర నాయుడు, డీలర్ రఘురామయ్య తదితరులు పరామర్శించారు.

## మహిళా భద్రత సైబర్ మోసాలపై అవగాహన

### కార్యక్రమాలు నిర్వహిస్తున్న పరిగి పోలీస్ అధికారులు

**పరిగి మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పరిగి మండలం ధనాపురం గ్రామంలో సిఐ రాఘవ పరిగిమండలం ఎస్ఐ రంగడు యాదవ్ మంగళవారం రాత్రి ధనాపురం గ్రామాన్నీ సందర్శించి 'మహిళా భద్రత' నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రంగడు యాదవ్ మాట్లాడుతూ సమాజంలో మహిళల భద్రత, మహిళల రక్షణ కు బి.ఎన్.ఎస్ లో ఉన్న చట్టాలను, వాటి ప్రాముఖ్యత గురించి అలాగే సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం, మరియు ఆన్లైన్ భద్రత విషయాలపై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించారు. సిఐ కె.రాఘవ మాట్లాడుతూ మొబైల్, సోషల్ మీడియా వేదికల ద్వారా వచ్చే ప్రమాదాలను గుర్తించటం, అనుమానాస్పద లింకులు లేదా అనుచిత సందేశాలు వచ్చినప్పుడు వెంటనే పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. ఇలాంటి ఆపద సమయాల్లో తక్షణ సహాయం



కోసం అందుబాటులో ఉన్న ముఖ్యమైన హెల్ప్లైన్ నంబర్లను తెలియజేశారు. ద్విచక్ర వాహనంలో ప్రయాణించే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అదేవిధంగా గ్రామాలలో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. గ్రామాలలో ప్రజలు ప్రతి ఒక్కరూ గొడవలకు దూరంగా ఉంటూ ప్రశాంతంగా జీవించాలని కోరారు. డయల్ 100/112 (అత్యవసర సహాయం)చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ)గృహ హింస,181 మహిళ వేధింపులు 1091,సైబర్ నేరాల టోల్ ఫ్రీ 1930, సంప్రదించాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వంద విద్యాసంస్థలలో వేమన పద్యపోటీలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** వేమన పద్యాల ద్వారా విద్యార్థులలో మానవీయ విలువలు, తెలుగు భాష విశిష్టతను పెంపొదించేందుకు వంద విద్యాసంస్థలలో వేమన పద్యపోటీలు నిర్వహిస్తున్నామని వేమన పౌండేషన్ కార్యదర్శి డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి పేర్కొన్నారు. జనవరి 19 న వేమన జయంతి సందర్భంగా ఆయా ఎంపిక చేసిన విద్యాసంస్థలలో నిర్వహించాలని, ఆసక్తి ఉన్న విద్యాసంస్థలు 9963917187 సంప్రదించాలని కోరారు. కార్యక్రమం ఆహ్వాన పత్రాలను వేమన పౌండేషన్ అధ్యక్షులు , మాజీవైస్ ఛాన్సలర్ ఆచార్య కాడా రామకృష్ణారెడ్డి పాల్గొని ఆవిష్కరించారు. నేటి సమాజంలో వేమన పద్యం ఆవశ్యకత వెలకట్టలేనిదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేమన పౌండేషన్ సభ్యులు మనోహర్ రెడ్డి, ఫణిరాజు, కృష్ణారెడ్డి,నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న పశు వైద్యుడు రమేష్



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్** మండల కేంద్రమైన పెద్దవడుగూరు పశు వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రమేష్ ఉత్తమ అధికారిగా జిల్లా పశుసంవర్ధక శాఖ తరపున ఎన్నికయ్యారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా పరిషత్ కాలనందు జరిగిన ఎనిమిదవ జై కిసాన్ ఫౌండేషన్ పురస్కారాలు 2025 కు సంబంధించి డాక్టర్ రమేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ అవార్డును జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ప్రేమ్చంద్ మరియు జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు గారి చేతులమీదుగా అందుకున్నట్టు డాక్టర్ రమేష్ పేర్కొన్నారు.

## సాగుచేసే పంటలపై అవగాహన సదస్సు



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెడబల్లి కొత్తపల్లి గ్రామాలలో మంగళవారం వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సందర్భంగా పంటల సాగుపై అవగాహన కలిగించారు. విత్తన శుద్ధి నుంచి నుండి పంట కోత వరకు పాటించవలసిన యాజమాన్య పద్ధతులను క్లుప్తంగా వివరించారు. పంటకు తగ్గట్టుగా వినియోగించాల్సిన రసాయనిక విలువలను పాటించవలసిన పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## గర్భ కోశ వ్యాధి ఉచిత చికిత్స శిబిరం



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలంలోని గాజుకుంట్లపల్లి గ్రామంలో మంగళవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్, జిల్లా పశుగణాభివృద్ధి సంఘం, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సత్య సాయి జిల్లా పశు గణాభివృద్ధి సంఘం కార్యనిర్వాహణాధికారి డాక్టర్ వెంకటేష్,పశు ఘనా భివృద్ధి సంఘం డాక్టర్ శ్రీకాంత్, పశు వైద్య అధికారి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.45 పాడి పశువులకు ఉచిత గర్భకోశ చికిత్స లు నిర్వహించారు. అనంతరం పశువు లకు తగిన మందులు ఉచితంగా సరఫరా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాబా ఫక్రుద్దీన్ ,బీజేపీ మండల అధ్యక్షుడు వీరాంజనేయులు, పశు వైద్య సిబ్బంది హాజరయ్యారు.

## పాలనలో పారదర్శకత.. ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

### – ఎంపీపీ ఆదినారాయణ యాదవ్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాలన, సేవలలో పారదర్శకత, జవాబుదారితనం పెంచడం, సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు అందించడానికి, ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రశాశాన్ గావో ఓం కి ఓర్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మంగళవారం మండల పరిధిలోని మర్తాడు లో నిర్వహించిన గ్రామ సభలో ఎంపీపీ ఆది నారాయణ యాదవ్ పేర్కొన్నారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ ప్రజా సంక్షేమం అభివృద్ధికి అమలు చేస్తున్న పథకాలు అర్హులందరికీ అందజేయడానికి, గ్రామీణ ఆర్థిక రంగ అభివృద్ధికి, రైతాంగ సంక్షేమానికి గ్రామాలలో మౌలిక వసతులు, ఉపాధి కల్పన చేపట్టడానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జవాబుదారితనం పెంచడానికి, గ్రామాలలో రెవెన్యూ విద్యా వైద్య మౌలిక వసతులు అందించడానికి, గ్రామీణ సమస్యల పరిష్కారానికి, గ్రామీణ ప్రాంతాల స్వయం సమృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికల రూపొందించడానికి ప్రజాభిప్రాయాలను స్వీకరించడానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల ను గ్రామ సభలో తెలియజేయాలని వాటిని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లి ప్రభుత్వం పరిష్కరించడానికి చర్యలు చేపడుతుందన్నారు. అర్హత




ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారు, రెవె న్యూ, విద్యా, వైద్య. విద్యుత్ వంటి సమస్యలు, మౌలిక వసతుల కొరత ఎదుర్కొంటున్న వారు సభ దృష్టికి వాటిని తీసుకురావాలన్నారు. స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్నాయి సదా అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మర్తాడులో నెలకొన్న సమస్యలను స్థానికులు గ్రామ సభ దృష్టికి తేగా వాటి పరిష్కారానికి రాష్ట్ర విద్యా వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించడానికి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శకుంతల, తహసిల్దార్ నారాయణ స్వామి, డిప్యూటీ ఎంపీడీవో మంజులాదేవి, సర్పంచ్ శివారెడ్డి, ఏపీవో గోపాల్, హౌసింగ్ ఏఈ సుదర్శన్, వివిధ శాఖల అధికారులు కూటమి నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మండల యూటీఎఫ్ అధ్యక్షురాలుగా రజని



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల యూటిఎఫ్ శాఖను మంగళవారం ఎన్నుకోవడం జరిగింది. యుటిఎఫ్ మండల అధ్యక్షులుగా మారుతిపురం ఎంపీపీ ఎస్ స్కూల్ ఉపాధ్యాయురాలును వై. రజిని బాయి, ఎంకేపల్లి తండా ఎంపీపీ స్కూల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు షఫీ ఉల్లాను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే అసోసియేట్ ప్రెసిడెంట్ గా రోజా, కోశాధికారిగా ఖాజావలి, రెడ్డి ప్రసాద్ శ్రీవాణి నరేష్ లతో మండల కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వారు మాట్లాడుతూ మండలంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు తాహెర్ వలి, సుబ్బారెడ్డి, రమేష్, ఖాజాపిరా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బాబేనాయక్ తాండా, ముత్యాలవారిపల్లి గ్రామాలలో ఖాళీగా ఉన్న అంగన్వాడి ఆయా, అంగన్వాడి కార్యకర్త పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నల్లచెరువు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వెంకట లక్ష్మమ్మ తెలిపారు.బాబేనాయక్ తాండా గ్రామంలో అంగన్వాడి ఆయా పోస్టుకు, ముత్యాలవారిపల్లి గ్రామంలో అంగన్వాడి ఆయా, కార్యకర్త పోస్టుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 30న ఆఖరి తేదీగా అధికారులు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, సంబంధిత గ్రామానికి కోడలై ఉండి, అదే గ్రామంలో కాపురం ఉండాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు, స్థానిక నివాసధ్రువీకరణ పత్రం తదితర అవసరమైన పత్రాలను జత చేయాల్సి ఉంటుందని తెలిపారు.దరఖాస్తు ఫారాలు సంబంధిత ఐసిడిఎస్ నల్లచెరువు ప్రాజెక్ట్ కార్యాలయాలలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకొని, నిర్ణయించిన గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని సిడిపిఓ వెంకట లక్ష్మమ్మ కోరారు.

## మధూడి గ్రామంలో కరెంటోళ్ళ జనబాట



**అగళి మేజర్ న్యూస్:** వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం అందించాలనే లక్ష్యంతో విద్యుత్ శాఖధికారులు ఎ డి రఘు ఆధ్వర్యంలో మంగళవారం మధూడి గ్రామంలో కరెంటోళ్ళ జనబాట కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకొన్నారు.నాణ్యమైన విద్యుత్ ను నిరంతరయంగా సరఫరా చేయడమే ప్రభుత్వం లక్ష్యమన్నారు. గ్రామాల్లో, పొలాల్లో ఎక్కడైనా కూలిపోయే విద్యుత్ స్థంబాలు ఉన్నా, వ్రేలాడే విద్యుత్ తీగలున్నా అధికారులు దృష్టికి తీసుకురావాలని ఎ డి రఘు సూచించారు. ప్రతి సోమవారం డయాల్ యువర్ ఎస్ ఇ కార్యక్రమం ఉంటుందని ఏమైనా సమస్యలు ఉంటే విన్నవించుకోవచ్చున్నారు. విద్యుత్ సమస్యలకు ట్రోల్ ఫ్రీ నెంబర్ 1912 లేదా 18004 2515 5333 కి సమస్యలు తెలియజేయవచ్చాన్నారు. ఈకార్యక్రమంలో లైన్ మాన్ ఉమాపతి, వెంకటేష్, మంజునాథ్ మహేష్,కృష్ణ, నవీన్ కుమార్ తిప్పేస్వామి ,తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా జూడో క్రీడాకారులు

**పామిడి మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లాలో నిర్వహించిన అంతర్ జిల్లా జూడో పోటీలలో అనంతపురం జిల్లా జట్టు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను ఘనంగా కైవసం చేసుకుంది. ఈ గొప్ప విజయం సాధించిన సందర్భంగా అనంతపురం జిల్లా జూడో క్రీడాకారులు జిల్లా కలెక్టర్ గౌరవనీయులు ఓ. ఆనంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ పోటీలలో అనంతపురం జిల్లా నుంచి పాల్గొన్న క్రీడాకారులు వివిధ బరువు విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు.

## ముద్దాయిని కఠినంగా శిక్షించాలి

**కదిరిటౌన్, మేజర్ న్యూస్:** కదిరి డివిజన్ ఎస్సీ తనకల్లు మండల పరిధిలో ముత్యాలవారిపల్లి లో గర్భిణీ మహిళ సుధారాణి దాడికి పాల్పడిన ముద్దాయి అజయ్ దేవను కఠినంగా శిక్షించాలని ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ బి రాంప్రసాద్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళ గర్భిణీ చూడకుండా ఆమెపై దాడి చేయడం బాధాకర విషయమని మళ్లీ ఇలాంటి సంఘటన లు పునరావతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు చేపట్టాలన్నారు.

# సైబర్ కేసు ఛేదనలో దుర్గం పోలీసుల సాహసం అభినందనీయం

**-సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ**



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాష్ట్ర సరిహద్దులు దాటి నేపాల్ సరిహద్దు ప్రాంతమైన ఉత్తరాఖండ్ లో సైబర్ నేరగాళ్ల ముఠాలోకి చేరి సుమారు 18 రోజుల పాటు అత్యంత ప్రమాదకర స్థితిలో వాళ్లతోనే ఉంటూ వారి మోడ్ ఆఫ్ ఆపరేషన్ తెలుసుకుని కేసును ఛేదించిన దుర్గం పోలీసుల సాహసం అభినందనీయమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక ఆర్ అండ్ అతిథి గృహంలో సైబర్ నేర పరిశోధన ఛేధనలో అత్యంత సాహసం ప్రదర్శించిన ఏబీసీడీ అవార్డు గ్రహీతలను ఆయన శాలువాలు కప్పి, మెమెంటోలతో మంగళవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. ఈ నేరాల నివారణకు పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నా కొత్తకొత్త సైబర్ నేరాలు వెలుగు చూస్తూనే ఉన్నాయన్నారు. సీనియర్ ఐపీఎస్ సైతం సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి తుపాకితో కాల్చుకుని ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. ఈ డిజిటల్ అరెస్టుల పేరుతో రాజకీయ నాయకులు, సినిమా వాళ్లు, కాంట్రాక్టర్లు, ఎమ్మెల్యేలు, టెక్కీలతో సహా ఎందరో ఉద్యోగులు బాధితులుగా మారుతున్నారన్నారు. అలాంటి సైబర్ నేరగాళ్లను పట్టుకోవడానికి జిల్లా ఎస్పీ జగదీష్ నేతృత్వంలో నియమించిన బృందానికి రాష్ట్రస్థాయి అవార్డు అందడం అభినందనీయమన్నారు. సన్మానం పొందిన వారిలో డీఎస్పీ రవిబాబు, రూరల్ సీఐ వెంకటరమణ, అర్బన్ సీఐ జయానాయక్ కణేకల్లు ఎస్ఐ నాగమధు, వారి సిబ్బంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు బండి చిన్నా పాల్గొన్నారు.

# దేశ భద్రతకే ముప్పు వాటిల్లే విధంగా జనన ధ్రువీకరణ పత్రాల మంజూరు

**రాష్ట్ర జనన మరణాల రిజిస్ట్రేషన్ల డిప్యూటీ డైరెక్టర్.**



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ రాష్ట్రవ్యాప్తంగా జనన ధ్రువీకరణ పత్రాలు మంజూరు విషయంలో రిజిస్ట్రేషన్ పోర్టల్ ను ఉపయోగించి కొన్ని గ్రామ పంచాయితీల లో గ్రామంలో ఉన్న జనసంఖ్య కంటే ఎక్కువగా జనన ధ్రువపత్రాలు మంజూరు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని ఇందులో మన రాష్ట్రంలో కాక ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు పేరుమీద ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేశారని దీనివలన దేశ భద్రతకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని రాష్ట్ర జనన మరణాల రిజిస్ట్రేషన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన శ్రీ సత్య సాయి జిల్లా వైద్య శాఖ అధికారి కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా రెండు రోజులు నిర్వహించిన తనిఖీల్లో విస్తూపోయే నిజాలు బయటపడ్డాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పెద్దపెద్ద ఆసుపత్రులు, నగరాల్లో, నమోదు కానీ జననాలు, ఒక మండల కేంద్రంలో ధ్రువ పత్రాలు కావడంపై రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ యూనిట్లు 15758 ఉండగా సత్యసాయి జిల్లాలో 555 జనన మరణ ధ్రువీకరణ యూనిట్లు ఉన్నాయి. వీటిలో ఏ గ్రామపంచాయతీలో జనన ధ్రువీకరణాలు ఎక్కువ నమోదు నమోదు అయ్యాయో వాటిలో తనిఖీ చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా గతంలో 4046 నకిలీ ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసిన ఆగిలి మండలం కొమిరేపల్లి, తరువాత అదే మండలంలోనే రమణయ్య పల్లి, గ్రామపంచాయతీలో మంగళవారం నాడు తనిఖీల్లో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. ఈ గ్రామపంచాయతీలో సైతం మరిన్ని నకిలీ ధృవపత్రాలు వెలుగు చూశాయి. ఈ పంచాయతీలో కర్ణాటక, బీహార్, ఉత్తర ప్రదేశ్, రాష్ట్రాలకు చెందిన వ్యక్తుల పేరుమీద జనన ధ్రువపత్రాలు మంజూరయ్యాయి. మంజూరు చేసిన ధ్రువపత్రాలను ఆధార్ కార్డు నమోదు, ఫోన్ నెంబర్లు, తండ్రి పేరు సైతం నమోదు చేయకుండా జనన ధ్రువ పత్రాలు రిజిస్ట్రేషన్ చేయడంపై పలు సందేహాలకు తావిస్తాయని ముఖ్యంగా 2021లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో పంచాయతీ సెక్రటరీలకు ఇచ్చిన రిజిస్ట్రేషన్ పోర్టల్ కు సంబంధించిన లాగిన్ అప్డేషన్ చేసుకోకుండా పాత లాగిన్ మరియు పాస్వర్డ్ మీదే వాడడం వలన ఈ సమస్య ఉత్పన్నమయ్యాయని గతంలో సైతం సచివాలయ సిబ్బందికి గ్రామపంచాయతీల సిబ్బందికి, జిల్లా అధికారులు హెచ్చరికలు జారీ చేసిన వారు స్పందించకపోవడంతో ఇలాంటి సమస్యలు ఉత్పన్నమయ్యాయని ఆయన తెలిపారు. ఏ పంచాయతీలో అయితే 50 కన్నా ఎక్కువ జనన ధ్రువ పత్రాలు మంజూరు అయితాయో ఆ పంచాయతీలను నిశ్చితంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా సోమ మంగళవారాల్లో సత్యసాయి జిల్లా పరిధిలోని సోమందేపల్లి లేపాక్షి, గోరంట్ల ,బత్తలపల్లి, ఆ గలి, కదిరి మునిసిపాలిటీ,లలో తనిఖీలు చేపట్టాము . ఇందులో అక్రమాలకు పాల్పడ్డ వారిపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ,ఇప్పటికే కొన్ని పంచాయతీ సెక్రటరీల పై సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇచ్చామని వారు దర్యాప్తు చేపట్టారని బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాక జిల్లా పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల రిజిస్ట్రేషన్ అధికారుల లాగిన్ యూజర్ ఐడి లను బ్లాక్ చేయడం జరిగిందని, కొత్తగా చేసుకునేవారు జిల్లా కార్యాలయానికి వచ్చి వాటిని పునరుద్ధరుచుకొని వెళ్లాలని తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో జిల్లా జనన మరణాల స్టాటిస్టికల్ అధికారి కళాధర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలన ప్రజల వద్దకు తీసుకెళ్లాలి - జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్




పుట్టపర్తి. మేజర్ న్యూస్: గ్రామ స్థాయిలో పాలనను మరింత బలోపేతం చేయడం, ప్రభుత్వ పరిపాలనను ప్రజల దరిదాపుల్లోకి తీసుకువెళ్లడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రశాసన్ గావ్ కీ ఓర్' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు.'ప్రశాసన్ గావ్ కీ ఓర్ ' కార్యక్రమాన్ని అమలు చేసి, ప్రజలతో పరిపాలన మధ్య విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తూ జిల్లాలో సమగ్ర గ్రామీణ అభివృద్ధిని సాధించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో ప్రభుత్వ సేవల సమర్థవంతమైన అమలు, ప్రజలకు వేగవంతమైన సేవల అందజేత, ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శకత మరియు బాధ్యతాయుత పరిపాలనపై అధికారులకు అవగాహన కల్పించినట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించే విధంగా క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హతగల లబ్ధిదారుడికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, గ్రామాలు మరియు దూర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సమావేశంలో పునరుద్ఘాటించారు. శాఖల మధ్య సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలన్నారు.

# శిల్ప గురు అవార్డు గ్రహీత శివమ్మకు జిల్లా కలెక్టర్ సత్కారం



పుట్టపర్తి. మేజర్ న్యూస్: భారతీయ ప్రాచీన సంప్రదాయ కళ అయిన తోలుబొమ్మల తయారీ కళకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం శ్రీ సత్యసాయి జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ అన్నారు.ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన తోలుబొమ్మల తయారీ కళాకారిణి శివమ్మ డిసెంబర్ 9న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జాతీయ శిల్ప గురు అవార్డును అందుకున్న విషయం తెలిసిందే.తోలుబొమ్మల తయారీలో శ్రీకృష్ణ చరిత, విశ్వరూప హనుమాన్' అంశాలతో చేసిన కళాఖండాలకు గాను ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు శివమ్మ ఎంపికయ్యారు. ఈ అవార్డుతో పాటు ఆమెకు రూ.3.50 లక్షల నగదు, మెడల్ మరియు ధ్రువీకరణ పత్రాన్ని రాష్ట్రపతి అందజేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ను అవార్డు గ్రహీత శివమ్మ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెను శాలువతో ఘనంగా సత్కరించి అభినందించారు. తోలుబొమ్మల వంటి ప్రాచీన కళను నిబద్ధతతో కొనసాగిస్తూ జాతీయ శిల్ప గురు అవార్డు అందుకోవడం జిల్లాకు ఎంతో గౌరవాన్ని తీసుకొచ్చిందన్నారు. సంప్రదాయ కళల అభివృద్ధికి ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. తోలుబొమ్మల కళ వృత్తిలో ఉన్నవారు శివమ్మను స్ఫూర్తిగా తీసుకుని జిల్లాలో ఈ కళను మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# ఆసుపత్రిలో ట్రాఫికర్..!!

**ప్రభుత్వ ఆదాయానికి గండి..**
**లక్షలు నష్టపోతున్న పట్టించుకోని వైనం**
**చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం**



**అనంతపురం, మేజర్ న్యూస్,** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి లక్షల రూపాయలు గండి పడింది. రోగులు ఆసుపత్రికి వస్తే అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఎక్కడ చూసినా వాహనాలు నిలిపి ఉండడంతో అత్యవసర సమయంలో అంబులెన్స్లు రావడానికి కూడా తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. దీనికి తోడు గత కొన్ని నెలల నుంచి ఆసుపత్రి ట్రాఫిక్ కి చరమగీతం పాడేందుకు పార్కింగ్ ఏర్పాటు చేస్తామని ప్రగల్భాలు పలికిన అధికారులు కేవలం మారుతున్నారే తప్ప ఆసుపత్రికి మాత్రం ఏ మాత్రం ఉపయోగకరంగా ఉండడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలోనూ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పార్కింగ్ నిర్వహించిన సదరు కాంట్రాక్టర్ భారీ మొత్తంలో ఆసుపత్రికి బకాయి పెట్టి పెల్లి పోయాడని విమర్శలు వినిపిస్తున్నాయి. సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం కనీసం ఆ మూసే ఎత్తకుండా చేతులు దులుపుకున్నారు. ఇందులో ప్రధానంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన ఉన్నతాధికారులకు అతనికి మధ్య మామూల వ్యవహారం ఉండడంతో వారు నోరు మెదపడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. వాటికి సంబంధించిన నగదు సంబంధిత ఉన్నతాధికారుల జేబులోకి చేరిందని విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చెందాల్సిన లక్షల వ్యయం పూర్తిగా బుగ్గిపాలు అవుతోంది. అధికారుల మధ్య సఖ్యత లేకపోవడం ఆసుపత్రికి అందాల్సిన వ్యయం అందకపోయినా వారికి ఏమాత్రం చిత్తశుద్ధి లేకపోవడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రికి వచ్చే రోగుల కు మాత్రం పార్కింగ్ స్థలం లేదు కానీ ఇక్కడి కొందరు ఉన్నతాధికారులకు తమ వాహనాలను పెట్టుకునేందుకు ఏకంగా 40 లక్షల వ్యయంతో హైడ్రాలిక్ పార్కింగ్ ఏర్పాటు చేసి అది ప్రస్తుతం పని చేయక కేవలం దిష్టిబొమ్మల తయారైందని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఆసుపత్రిలో పార్కింగ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# పిన్నదరిలో తాగునీటి ప్లాంట్ ప్రారంభం



తాడిమర్రి మేజర్ న్యూస్ – మండలంలోని పిన్నదరి గ్రామంలో మంగళవారం సింగపూర్ సత్యసాయి సేవా గ్రూప్ ఆధ్వర్యంలో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సింగపూర్‌కు చెందిన సత్యసాయి సేవా గ్రూప్ సభ్యుడు బ్రదర్ సెబాస్టియన్ హెూ కుటుంబ సభ్యులు బ్రదర్ టే నిర్వహించారు. ఈ సందర్భ ఒంగా వారు మాట్లాడుతూ "శ్రీ సత్యసాయి స్వామివారి సేవే మా సేవ" అనే ధ్యేయంతో గత 30 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటివరకు పుట్టపర్తి పరిసర గ్రామాల్లో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించామని, ఈ ఏడాది పిన్నదరి గ్రామాన్ని ఎంపిక చేసి పాఠశాల విద్యార్థులు, గ్రామస్తుల తాగునీటి అవసరాల కోసం ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామస్తులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన సేవా గ్రూప్ సభ్యులు విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారి అవసరాలను తెలుసుకున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రతి విద్యార్థికి టిఫిన్ క్యారియర్లు, స్వీట్ బాక్సులను పంపిణీ చేశారు. అలాగే పాఠశాల విద్యార్థులు మరియు గ్రామస్తుల కోసం ప్రత్యేక భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అందరికీ భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా గ్రామంలోని సుమారు 200 మంది గ్రామస్తులకు టెంకాయ చెట్ల మొక్కలను ఉచితంగా అందజేసి, వాటిని ఇంటి వద్ద నాటి పెంచాలని సూచించారు. అలాగే తాగునీటిని సులభంగా తీసుకెళ్లేందుకు దాదాపు 300 మంది గ్రామస్తులకు ఉచితంగా తాగునీటి క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వామి భక్తులు, స్వామి సేవకులు అయిన పుట్టపర్తి సురేష్, గోనుగుంట్ల హరి జగదీష్‌తో పాటు పిన్నదరి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామంలో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని, ఇది తమకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలను నిర్వహించిన సింగపూర్ సత్యసాయి సేవా గ్రూప్ సభ్యులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ మద్దతు ధరతో
# కంది కొనుగోలు

**చీకల గురికి, ఉండ బండలో పొలం పిలుస్తోంది**



విడపనకల్, మేజర్ న్యూస్ : మండలంలో వచ్చేనెల జనవరి నుంచి కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య తెలిపారు. మంగళవారం చీకల గురికి, ఉండ బండ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో హెచ్. పెన్నయ్య మాట్లాడుతూ జనవరి రెండో వారం నుంచి ఏపీ మార్క్ఫెడ్ ద్వారా మద్దతు ధర రూ. 8వేలతో రైతులు పండించిన కంది దిగుబడులను కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పంట నమోదు చేయించుకున్న రైతులు స్థానిక రైతు సేవా కేంద్రాల్లో సీఎం ఆప్ నందు తమ వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కంది పంట కోత తర్వాత కళ్ళల్లో కందులు ఆరబెట్టుకునే సమయంలో తేమశాయతం 9శాతం కంటే తక్కువగా ఉంటే కందులకు పురుగు పట్టదని తెలిపారు. స్టోరేజ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని రైతులకు సూచించారు. కందులు సక్రమంగా ఆరబెట్టకుండా బ్యాగుల్లోకి నింపితే అధిక తేమ శాతం వల్ల విత్తనానికి పురుగు వస్తుందని గుర్తు చేశారు. అలాంటివి జరగకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ నాయకులు షేక్షావలి, రైతు సుంకన్న పాల్గొన్నారు.

## జాతీయ సైకిల్ పోలో గేముకు ఎంపికైన యశోద పాఠశాల విద్యార్థులు



**ధర్మవరం రూరల్ డిసెంబర్ 23 మేజర్ న్యూస్** ఈనెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు బీహార్లో జరుగుతున్న జాతీయ సైకిల్ పోలో గేమ్ కు శ్రీ సత్య సాయి జిల్లా యశోద పాఠశాల విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ టీమ్ కు ఎంపిక కావడం జరిగిందని యశోద స్కూల్ డైరెక్టర్ ఎం పృథ్వి రాజు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ సైకిల్ పోలో గేమ్ కు ఎంపికైన విద్యార్థులు లలో అశోక్ ,శ్రీనివాస్, శివ, సురేష్ ,అభిలాష్ ఉన్నారని తెలిపారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్ తో పాటు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ రామకృష్ణ రాష్ట్ర కార్యదర్శి రేవంత్ యశోద పాఠశాల ప్రిన్సిపాల్ అనూప్ కుమార్ ఈ విద్యార్థులకు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## హత్య కేసు నిందితుడు అరెస్ట్

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని రాజీవ్ కాలనీలో కాపురం ఉంటున్న గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ చంద్రశేఖర్ ను హత్య చేసిన కేసులో ముద్దాయి చాకల నాగరాజును అరెస్టు చేసినట్లు సీఐ బోయ శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పట్టణంలోని రాజీవ్ కాలనీలో సోమవారం మధ్యాహ్నం హత్య సంఘటన జరిగిందని, నిందితుడు నాగరాజు భార్య ఏడు నెలల క్రితం వేధింపులు, కుటుంబ కలహాల కారణంగా పుట్టింటికి వెళ్లిపోవడంతో ఇంటి ఎదుట కాపురం ఉంటున్న డ్రైవర్ చంద్రశేఖర్ కారణమనే అనుమానంతో వేట కొడవలితో ఇంటిలో నిద్రిస్తుండగా హత్య చేయడం జరిగిందన్నారు. మృతుడి కుమార్తె ప్రభావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తులో భాగంగా ఆర్టిసి బస్టాండ్ లో నిందితుడు నాగరాజును అరెస్టు చేసినట్లు తెలిపారు. రిమాండ్ కు పంపడం జరుగు తుందన్నారు.

## అంగన్వాడీలకు
# ఉచితంగా సెల్ ఫోన్ల పంపిణీ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన సెల్ ఫోన్ల ను (సాంసంగ్ 5జి) అంగన్వాడీలు సద్వినియోగం చేసుకొని, లబ్ధిదారులకు ఉత్తమ సేవలు అందించాలని ఉరవకొండ సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి తెలిపారు. మంగళవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ డాక్టర్ బి. ఎన్ శ్రీదేవి అంగన్వాడి కార్యకర్తలకు సెల్ ఫోన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారులకు సత్వర చర్యలు అందించేందుకు ఫోన్లు ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. లబ్ధిదారుకులకు ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సమాచారాన్ని సకాలంలో అందజేయాలని చెప్పారు. అంగన్వాడి కార్యకర్తలు ఉచితంగా ఓ సెల్ ఫోన్లు బి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పైయ్యావుల కేశవ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ, సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రత్యేక గ్రామ పంచాయితీ కొరకు నాలుగు గ్రామాల ప్రజలు వినతి



గోరంట్ల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గొల్లపల్లి, బోయలపల్లి, బిఎన్ తాండ, బత్తలపల్లికు చెందిన నాలుగు గ్రామాల ప్రజలు కలసి ప్రత్యేక గ్రామ పంచాయితీ కొరకు తీర్మానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రస్తుతం వున్న వడిగేపల్లి గ్రామ పంచాయితీ కేంద్రమునకు చేరాలంటే ప్రతి గ్రామం నుండి సరాసరి 8 కిలోమీటర్లు నుండి 12 కిలోమీటర్లు ప్రయాణం చేయవలసి రావడం గ్రామస్తులకు చాలా వ్యయ ప్రయాసలతో కూడుకున్నది కావడమే కాకుండా, రవాణా సౌకర్యాలు కూడా సరిగా లేకపోవడం చేత మా నాలుగు గ్రామాలను ప్రత్యేక పంచాయితీగా ఏర్పాటు చేసినచో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు " విజన్ స్వర్ణాంధ్ర 2047 " కు అనుగుణంగా మేము అభివృద్ధి చెందడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఈ విషయమై ఇదివరకే మా గ్రామంలో తీర్మాణం చేసి మంత్రి సవితమ్మకు విన్నయించామన్నారు. కావున మా విన్నపాన్ని మన్నించి మాకు ప్రత్యేక గ్రామ పంచాయితీగా బోయలపల్లి కేంద్రంగా నూతన గ్రామ పంచాయితీని ఎర్పాటు చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారికికి గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో చంద్ర నాయక్, నాగే నాయక్, వెంకటేష్ రెడ్డి, రవికుమార్ రెడ్డి, సుధీర్ రెడ్డి, అశ్వర్థ నారాయణ, జయరామ్ నాయక్, రామ చంద్ర నాయక్, వెంకటరాముడు, రఘునాధ రెడ్డి, నాగేంద్ర రెడ్డి, గోపాల్, వేణు, రాము, సీనా నాయక్ పాల్గొన్నారు.

## రిషి విద్యాలయ డిజిటల్ ఫెస్ట్ ఘన విజయం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రిషి విద్యాలయంలో నిన్న డిజిటల్ ఫెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనేక మంది అతిథులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. విద్యార్థులు రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), వెబ్‌సైట్ డెవలప్‌మెంట్ వంటి విభాగాల్లో రూపొందించిన ప్రాజెక్టులను వివరించారు. ఈ సందర్భంగా డీన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక విద్య భవిష్యత్తు తరాలకు ఎంతో అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచుతాయని, వేగంగా మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా పిల్లలను తయారు చేయడంతో పాటు భవిష్యత్తులో పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే విధంగా తయారు చేయడమే మా ధ్యేయం అని, ఇందుకు అవసరమైన మూలాలను ఇప్పటి నుంచే మా పాఠశాల యందు వేయడం జరుగుతుందని తెలిపారు. హెడ్ మాస్టర్ కరణ్ స్వరూపా సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంపొందించుకోవడానికి డిజిటల్ ఫెస్ట్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం సిఏఓ రవీంద్ర, వైస్ ప్రిన్సిపల్ కళ్యాణి, ఏవో రంగారెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## రైతు బాగుంటేనే దేశ భవిష్యత్తు బాగుంటుంది : సాకే వినయ్



ధర్మవరం రూరల్ డిసెంబర్ 23 మేజర్ న్యూస్, రాష్ట్రవ్యాప్తంగా మరియు ధర్మవరం నియోజకవర్గంలోని రైతన్నలందరికీ జాతీయ రైతు దినోత్సవ శు భాకాంక్షలు. నేను కూడా స్వయంగా వ్యవసాయం చేస్తున్న రైతుని కావడంతో, రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు మరియు సమస్యలను ప్రత్యక్షంగా అనుభవిస్తున్నాను. అందుకే రైతు అంటే నాకు అపారమైన గౌరవం మరియు విడదీయలేని అనుబంధం ఉంది. రైతు శ్రమకు తగిన న్యాయం జరగాలని, పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర లభించాలనే లక్ష్యంతో బహుజన సమాజ్ పార్టీ ఎప్పుడూ రైతుల పక్షాన నిలబడుతుంది. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్న నమ్మకంతో, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను" అని బహుజన సమాజ్ పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ సాకే వినయ్ పేర్కొన్నారు.

## చంద్రశేఖర్ మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎంపీపీ నిమ్మల విద్యా ధరణి



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణంలోని రాజీవ్ కాలనీలో సోమవారం పారిశుధ్య కార్మిక డ్రైవర్ గా పనిచేస్తున్న వాల్మీకి చంద్రశేఖర్ అనే వ్యక్తి హత్యకు గురైన విషయం తెలుసుకున్న గోరంట్ల మాజీ ఎంపీపీ నిమ్మల విద్యా ధరణి రాజీవ్ కాలనీలోని వారి ఇంటి వద్దకు వెళ్లి చంద్రశేఖర్ కు నివాళులు అర్పించడమైనది. అనంతరం చంద్రశేఖర్ భార్య పుష్పావతిని, వారి ముగ్గురు కుమార్తెలను, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యంగా ఉండాలని సూచించడం అయినది. జరిగిన సంఘటనను మంత్రి సవితమ్మ దృష్టి కి తీసుకెళ్లి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని మాట్లాడి మీ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తానని తెలియజేయడమైనది.





## దేశానికి వెన్నెముక రైతన్న..

# రైతే రాజు

### సన్ రైజర్స్ పాఠశాలలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

### ఆకట్టుకున్న రైతుల వేషధారణలతో చిన్నారులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ప్రపంచానికి ఆహారాన్ని అందిస్తున్న రైతులు సమాజానికి వెన్నెముక అని అందుకే రైతే రాజు అన్నారని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు, పాఠశాల కరస్పాండెంట్ మారెన్న పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన బెలుగుప్పలోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ అధ్యక్షతన ఘనంగా జాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని, అనంతరం మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో అవిశ్రాంతంగా శ్రమిస్తూ పంటలు పండిస్తూ పశువుల పెంపకంలో నిత్యం కష్టపడుతూనే ఉంటారన్నారు. అనూహ్య వాతావరణం చీడపీడలు మార్కెట్ ఒడుదుడుకులు వంటి సవాళ్లను రైతులు ఎదుర్కొంటారన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు, జీవనోపాధిని నిలబెట్టడంలో రైతులు కీలకపాత్ర పోషిస్తారన్నారు. వ్యవసాయం కేవలం వృత్తి మాత్రమే కాదని తరతరాలుగా వస్తున్న జీవన విధానమని తెలిపారు. ప్రపంచానికి ఆహారం అందించడంలో రైతుల ముఖ్యమైన పాత్ర కోసం సమాజం వారికి కృతజ్ఞతతో రుణపడి ఉంటుందన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చి, రైతుల శ్రేయస్సు కోసం కృషిచేసిన మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జన్మదినమైన డిసెంబర్ 23ను ప్రతి ఏటా జాతీయ రైతు దినోత్సవం, కిసాన్ దివాస్ గా జరుపుకుంటారన్నారు. అనంతరం విద్యార్థులు రైతు దినోత్సవం గురించి మాట్లాడారు. రైతులు వారి జీవన విధానం, మహిళా రైతుల వేషధారణలతో చిన్నారులు అలరించారు. అలాగే వ్యవసాయం, రైతు కష్టాల గురించి చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం సంధ్య భారతి, శైలజ, మమత, నాగవేణి, రషీద, నవీన, మాలశ్రీ, అంజలి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్పి రవిబాబు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను కళ్యాణదుర్గం డీఎస్పీ పి రవిబాబు మంగళవారం వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్‌లోని పరిపాలనా వ్యవస్థ, కేసుల నమోదు విధానం, దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సవివరంగా పరిశీలించారు. స్టేషన్‌లో నమోదైన పెండింగ్ కేసులు, కోర్టు సంబంధిత కేసుల స్థితిగతులు, ఎఫ్ఐఆర్‌లు, కేస్ డైరీలు, జనరల్ డైరీ, స్టేషన్ హౌస్ రికార్డులు, సీజ్ చేసిన వస్తువుల భద్రత వంటి అంశాలను డిఎస్పీ ప్రత్యేకంగా తనిఖీ చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సకాలంలో నమోదు చేసి, న్యాయబద్ధంగా విచారణ చేపట్టాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డీఎస్పీ అధికారులకు సూచించారు. అనంతరం పోలీసు సిబ్బందితో మాట్లాడిన డీఎస్పీ విధుల నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, పోలీసు శాఖపై విశ్వాసం పెంపొందించేలా పనిచేయాలని సూచించారు. నేరాల నియంత్రణ, రౌడీ షీటర్లు, అనుమానితులపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో రాయదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, కణేకల్ ఎస్సై నాగమధు, ట్రైనీ ఎస్సై నారాయణ రెడ్డి మరియు కనేకల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేషనల్ ఫెలోషిప్ అవార్డు దక్కడం హర్షణీయం

### అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజుకు సత్కారం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజుకు భారతీయ దళిత సాహిత్య అకాడమీ సంస్థ నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు దక్కడం హర్షణీయం అని వజ్రకరూర్ తహసిల్దార్ నరేష్ కుమార్, విడపనకల్లు మండల పరిషత్ ఏవో భాస్కర్ బాబు, వజ్రకరూర్ ఎంఈఓ చాపిరి ఎర్రి స్వామి, గవి మఠం సహాయ కమిషనర్ కే రాణి తెలిపారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దివాకర్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక యాదవ శ్రీకృష్ణ కళ్యాణ మండపంలో అవార్డు గ్రహీత ఎం రాజుకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై జనార్ధన్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దళిత ఉద్యోగులు, కుల సంఘాల ప్రతినిధులు నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత ఎం రాజుకు శాలువలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా భారతీయ దళిత సాహిత్య అకాడమీ అనే సంస్థ ఆంధ్రప్రదేశ్ లో కొనసాగిన షెడ్యూల్ కులాల రిజర్వేషన్ల, వర్గీకరణ కోసం జరిగిన దండోరా ప్రజాస్వామ్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించినందుకు గుర్తుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర



ఉపాధ్యక్షులు ఎం రాజుకు అవార్డు అందించడం గర్వనీయమన్నారు. గడచిన మూడు దశాబ్దాలుగా ఏపీలో కొనసాగిన షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ల ఉపకులాల వర్గీకరణ కోసం జరిగిన దండోరా ప్రజాస్వామ్య ఉద్యమంలో ఎం రాజు నిరంతరం పోరాటం చేశారని కొనియాడారు. దళితుల హక్కులు, సమస్యల కోసం నిరంతరం కృషి చేసిన ఎం రాజు మరిన్ని అవార్డులు పొందాలని పలువురు అధికారులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏ సి ఎర్రి స్వామి, కౌకుంట్ల రవి, మల్లికార్జున, సాకే పురుషోత్తం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### ఉరవకొండ ఐసిడిఎస్ సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి

### రెండు అంగన్వాడి వర్కర్, పది ఆయా పోస్టుల ఖాళీ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఓ డాక్టర్ బి ఎన్ శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టుల దరఖాస్తుకు సంబంధించి వివరాలను సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి విలేకరులకు మంగళవారం తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో రెండు మెయిన్ అంగన్వాడి కార్యకర్తల పోస్టులు ఖాళీ ఉన్నట్లు, 10 ఆయా పోస్టులు ఉన్నట్లు తెలిపారు. ఖాళీల వివరాలు ప్రాజెక్ట్ కార్యాలయాల నోటీసు బోర్డులో అతికించినట్లు గుర్తు చేశారు. నేటి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు, అర్హులైన, ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కులం, నివాసం, పదో తరగతి మార్కుల జాబితా, ఆధార్, వికలాంగులు అయితే వికలాత్వ ధ్రువీకరణ సర్టిఫికెట్లు జతచేసి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జిరాక్స్ కాపీలపై గెజిటెడ్ అధికారి ధ్రువీకరించి ఉండాలని చెప్పారు. ఈ నెల 31 లోగా దరఖాస్తు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఉరవకొండ నందు సమర్పించాలని ఐసిడిఎస్ సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి తెలిపారు.

## రాకెట్ల గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని రాకెట్ల గ్రామంలో సర్పంచ్ శివమ్మ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేషులు మంగళవారం వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా డి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశులు గ్రామంలోని ప్రతి విద్యుత్ స్తంభానికి కొత్త విద్యుత్ బల్బులు తగిలించారు. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే జనవరి 6, 7వ తేదీలలో రాకెట్ల గ్రామంలో జరిగే ఊరి దేవరను పురస్కరించుకొని గ్రామంలో వీధి దీపాల ఏర్పాటుతో పాటు, పరిసరాలను పరిశుభ్రం చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంతో పాటు గ్రామ శివారు రహదారుల వెంబడి ఉన్న కంపచెట్లను జెసిబితో తొలగించి, మట్టి చదును పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో ఎక్కడ అపరిశుభ్రతకు చోటు లేకుండా పారిశుద్ధ్యం పనులు చేపడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# మారెమ్మ దేవత ఊరుజాతర మహోత్సవం





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో గ్రామదేవత మారెమ్మ దేవత ఊరు జాతర మహోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ఉదయం నుండి మహా మహాగణపతి, గంగ పూజలు, పుణ్యాహవాచనము ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవార్లకు నైవేద్యంగా ఈడుగ పెద్దలు మహిళలు కల్లునీరాతో ఘట్టం ఊరేగింపుగా వస్తు నైవేద్యంగా సమర్పించారు. అలాగే భక్తులు గ్రామ శివారులో వంక నుంచి నీటిని తీసుకొని, బొడ్రాయి వద్దకు ఊరేగింపుగా తీసుకొని రావడం జరిగింది. అమ్మవారి ఊరేగింపులో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ఎద్దుల బండిలో అలంకరించిన మారెమ్మ ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల గుండా ఉర్రలతో జోగప్ప నృత్యాలతో పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. రాత్రి 11:50 కు అమ్మవారకి బలిహరణ పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దల ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై శివ, ట్రైనింగ్ ఎస్సై మహేష్, ఏ ఎస్ ఐ రామదాసు ఆధ్వర్యంలో పోలీసులచే బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఎమ్మెల్యే చొరవతో భూములకు హద్దులు చూపిన అధికారులు

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన దళితులు



**కుందుర్పి మేజర్ న్యూస్** కళ్యాణదుర్గం శాసనసభ్యులు చోరువతో మండలకేంద్రానికి చెందిన పలువురుదళితుల భూములకు రెవిన్యూ అధికారులు మంగళవారం హద్దులు చూపారు. మండల కేంద్రానికి చెందిన నాలుగు మేట్లకు సంబంధించిన దళితులు తమభూములకు హద్దులు చూపి వాటికి పట్టా పాస్ పుస్తకాలు అందజేయాలని కళ్యాణదుర్గం శాసనసభ్యులకు గతనెల కళ్యాణదుర్గం ప్రజావేదికలో వినతిపత్రాన్ని అందించారు అందుకు ఎమ్మెల్యే స్పందించడం పట్ల కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ టిడిపి నాయకులు వైబీ ఓబయ్య హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చొరవతో తాసిల్దార్ ఆదేశాలతో కుందుర్పి వీఆర్వో అజిత్ కుమార్,సచివాలయ సర్వేర్ ఇస్మాయిల్,,వీఆర్ఏలు గోపాల్,ఓబులేసులు సర్వేనెంబర్ 100-1,118ల లో 6.16 ఎకరాలభూమిలో నాలుగు సమాన భాగాలుగా విభజించి వాటికి హద్దులు చూపినట్లు దళిత నాయకులు తెలిపారు. చాలా రోజుల సమస్య పరిష్కరానికి ఎమ్మెల్యే చొరవ తీసుకుని హద్దులు చూపటంతో పాటు అందుకు సంబంధించిన పట్టా పాస్ పుస్తకాలు అందజేయాలని అధికారులకు తెలపటంపట్ల స్థానిక దళిత నాయకులు థాంక్యూ ఎమ్మెల్యే సార్ అంటూ సురేందర్ బాబు కు టిడిపినేత ధర్మతేజ్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలోఆనిమేటర్ బెల్లం చెలిమేష్. కొంగమారెప్ప. ముద్దుల హనుమంతప్ప.పూల వెంకటేశులు.వెట్టి నరసింహులు,కోటగుడ్డం వన్నూరప్ప మరియు నాలుగు మెట్లకు సంబంధించిన అన్నదమ్ములు పాల్గొన్నారు.

# మడకశిరలో జరిగే అభినందన సభను విజయవంతం చేయండి

## మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 23:** మండలంలోని తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ కుటుంబ సభ్యులందరూ మడకశిరలో జరిగే అభినందన సభ విజయవంతం చేయాలని మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి తెలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ మన మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు మరియు టీటీడీ బోర్డు సభ్యులు, యువ నాయకులు, నిజాయితీ నిబద్ధతతో తెలుగుదేశం పార్టీ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న "ఎమ్.ఎస్,రాజు" ని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించిన శుభ తరుణంలో, వారు నియోజకవర్గానికి విచేస్తున్న సందర్భంగా 24-12-2025వ తేదీ బుధవారం ఉదయం 10.00 గంటలకు మడకశిర పట్టణంలోని వాల్మీకి సర్కిల్ వద్ద స్వాగతం పలికి ర్యాలీగా బయలుదేరి పట్టణంలోని వాల్మీకి, అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులార్పించి, అనంతరం మడకశిర నియోజకవర్గ ఆశాజ్యోతి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు శ్రీ.గుండుమల తిప్పేస్వామి స్వగృహానికి చేరుకుని ఆయన ఆశీస్సులు పొంది అక్కడి నుండి ఇరువురు వైయస్సార్ సర్కిల్, రాజీవ్ గాంధీ సర్కిల్ మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన "అభినందన సభ" లో పాల్గొనడం జరుగుతుందన్నారు. కావున అమరాపురం మండలంలో ఉన్న కూటమి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో వచ్చి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆయన కోరారు.63మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం నిధులు కేటాయించండి శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని మార్కేట్ యార్డు కమిటి ఛైర్మేన్ దండు శ్రీనివాసులు విన్నవించారు.కడపలో జరుగుతున్న రాయలసీమ రీజియన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ల అవగాహన సధస్సులో పాల్గొన్న శింగనమల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దండు శ్రీనివాసులు ప్రభుత్వ వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ విజయ సునీతను కలిసి రైతుల సంక్షేమం కోసం శింగనమల మార్కెట్ యార్డు అభివృద్ధి పనుల కోసం వినతి పత్రం అందజేయడం జరిగింది.

# హెల్మెట్ ధారణ.. ప్రాణ రక్షణ



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** హెల్మెట్ ధారణ ప్రాణ రక్షణ అని తాడిపిత్రి ఏ ఎస్పి రోహిత్ కుమార్ చౌదరి పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా తాడిపత్రి పట్టణ పోలీసులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వినియోగంపై ర్యాలీ నిర్వహించారు.హెల్మెట్లు ధరించిన పోలీసుల బైకు ర్యాలీని మంగళవారం తాడిపత్రి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి పట్టణ పోలీసు స్టేషన్ వద్ద ప్రారంభించారు. ఈసందర్భంగా ఏఎస్పి మాట్లాడుతూ... ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ మంది హెల్మెట్లు ధరించని వారు మృత్యువాత పడుతున్నారన్నారు. ఇంటి నుండి ద్విచక్ర వాహనంపై బయలుదేరే ముందు తమకంటూ ఒక కుటుంబం ఉందని... తమకి ఏమైనా ప్రమాదం హాని జరిగితే, కుటుంబం అంతా బాధపడాల్సి వస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రాణ రక్షణ కోసం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో సి.ఐలు ఆరోహణరావు, శివగంగాధర్ రెడ్డి, ఎస్సైలు గౌస్ బాషా, ధరణిబాబు, పట్టణంలోని సచివాలయ మహిళా పోలీసులు, వివిధ ద్విచక్ర వాహన షోరూంల నిర్వాహకులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# ఆర్ట్స్ కళాశాలకు విచ్చేసిన ఆర్జెడి రవీంద్రనాథ్..

## స్వాగతం పలికిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మశ్రీ..

## అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** బోధనతోపాటు పరిశోధన పట్ల దృష్టిని కేంద్రీకరించాలని కళాశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు డాక్టర్ జి రవీంద్రనాథ్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో మంగళవారం అధ్యాపకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉన్నత విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. నూతన విద్యా విధానం విద్యార్థుల పురోగతికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. భిన్న అంశాల్లో విద్యార్థులను తీర్చిదిద్దేలా పాఠ్యాంశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం కళాశాలలో నూతనంగా నిర్మిస్తున్న తరగతి గదులను, హాస్టల్ మెస్ హాల్ ను సందర్శించారు. నిర్మాణ సంబంధించిన విషయాలను ఇంజనీర్ రవీంద్రనాథ్ రెడ్డి ప్రిన్సిపల్ పద్మశ్రీని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధ్యాపక సంఘాల వార్షిక క్యాలెండర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా

# జాతీయ రైతుదినోత్సవ వేడుకలు



**కుందుర్పి( మేజర్ న్యూస్)** జాతీయ రైతుదినోత్సవ కార్యక్రమాన్ని కుందుర్పి మండలవ్యాప్తంగా అన్ని విలువల బడుల్లో మంగళవారం కన్నులపండువగా నిర్వహించారు.సమాజక్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా నిర్వహిస్తున్న విలువల బడుల్లో సాయంకాలం జాతీయ రైతుదినోత్సవ కార్యక్రమాన్ని విలువలబడుల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో తల్లిదండ్రులు,రైతులు సహకారంతో ఘనంగా నిర్వహించారు.ఆపిలేపల్లి విలువలబడిలో ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ హసీనాబీ అతావుల్లా మాట్లాడుతూ నాడు రైతేరాజు అన్నారు నేడు ఆరైతు వలస కూలీగా పట్టణాలకు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని,దేశ ప్రజలందరికీ ఆకలి తీరుస్తూ దేశానికి అన్నంపెట్టే రైతువలస కూలీగా మారకుండా పాలకులు వారికి అండగా నిలబడాలన్నారు. కాయ,కష్టం చేసి పంటపెట్టే రైతు తనకు నష్టంవచ్చిన తిరిగి అదే పంటను పెట్టి దేశప్రజలకు ఆకలి తీర్చేందుకు రైతు పడే ఆవేదనను కుందుర్పి విలవలబడి విద్యార్థులు నాటిక రూపంలో ప్రదర్శించడం అందరిని ఆకట్టుకుంది ఈ కార్యక్రమాలలో ఆయా విలువల బడుల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిఐ జగదీష్‌ను పరామర్శించిన రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్..



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** అనంతపురం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ విధి నిర్వహణలో అగాంతకుడి చేతిలో గాయపడటం బాధాకరమని రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన నగరంలోని సిఐ శ్రీకాంత్ స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. నిక్కచ్చి అధికారిగా ఎంతో పేరున్న సిఐ శ్రీకాంత్ త్వరగా కోలుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఈశ్వరయ్య, నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రి ఐ.సి.డి.ఎస్ పరిధిలో

# అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి..

## -సీడీపీఓ

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో వివిధ అంగన్వాడి సెంటర్ల పరిధిలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడి ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైనట్లు సిడిపిఓసాజిదాబేగం మంగళవారం ప్రకటనలు తెలిపారు. తాడిపత్రి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి కార్యకర్త పోస్టులు 4 ఉన్నట్లు తెలిపారు. ఖాళీలు ధర్మాపురం (ఎస్సీ), చేనేత కాలనీ (ఓసి), వెలమకూరు (ఎస్సీ),గన్నేవారి పల్లి (ఓసి), కేటాయించినట్లు తెలిపారు. అలాగే అంగన్వాడి ఆయా పోస్టులు 10 ఉన్నట్లు తెలిపారు. ఖాళీల వివరాలు గంజిగుంటపల్లి (ఎస్సీ), మంగళ కాలనీ( బీసి.ఈ), చేనేత కాలనీ -2( బీసి.బి), హాస్పిటల్ పాలెం -1(బీసీ.డి), ఊరు చింతల (ఎస్సీ), కేశవ నాయునిపెట (ఓసి), చీమలవాగుపల్లి-1( బీసీ.డి ), కృష్ణాపురం-1(బీసీ.ఈ), వై. ఓబులాపురం ( బీసి.బి), కాసేపల్లి -1 లో ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తు కోసం మహిళా అభ్యర్థులు 21సం నుండి35సం లోపు పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి, స్థానిక నివాసులై ఉండాలని తెలిపారు. అలాగే ఈనెల24 నుండి 31వ తేదీ లోపు తాడిపత్రి ఐసిడిఎస్ కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# పేకాట రాయుళ్లు అరెస్ట్

## -రూ.13,340 నగదు స్వాధీనం

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి రూరల్ పోలీసులు ఆరుగురు పేకాటరాయుళ్లను గురువారం అరెస్టు చేశారు.పోలీసుల వివరాల మేరకు తాడిపత్రి మండల పరిధిలోని బుగ్గగ్రామ పరిసరాల్లో పేకాట స్థావరంపై రూరల్ పోలీసులు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడుల్లో భాగంగా ఆరుగురు ని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.13,349 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు.

## జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా 'ఉత్తమ శాస్త్రవేత్త' అవార్డుకు

# అజయ్ ఎంపిక

### రైతుల అభివృద్ధికి దశాబ్ద కాల సేవలకు ప్రతిష్ఠాత్మక సత్కారం




**గార్లదిన్నె మేజర్ న్యూస్:** జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేసే ప్రతిష్ఠాత్మక 'ఉత్తమ శాస్త్రవేత్త' అవార్డుకు అజయ్ ఎంపికయ్యారు. గత దశాబ్ద కాలంగా తెలుగు రాష్ట్రాల రైతులతో క్షేత్రస్థాయిలో కలిసి పనిచేస్తూ, సాగులో నూతన పద్ధతులపై అవగాహన కల్పించడం, సేంద్రియ ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించడం, పెట్టుబడి ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచే మార్గాలను చూపించడం వంటి అనేక రంగాల్లో అజయ్ అందించిన అంకితభావ సేవలకు ఈ గౌరవం దక్కింది. వ్యవసాయంలో రోజురోజుకీ పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాలు, నేల సారం క్షీణత, రసాయనాల దుష్ప్రభావాలపై రైతుల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా అజయ్ నిరంతరం కృషి చేస్తున్నారు. గత పది సంవత్సరాలుగా క్షేత్ర సందర్శనలు, శిక్షణ శిబిరాలు, రైతు సమావేశాల ద్వారా జీవ ఎరువులు, సేంద్రియప్రకృతి ఆధారిత సాగు విధానాలు, సమగ్ర పంట నిర్వహణ పద్ధతులను రైతులకు సులభంగా అర్థమయ్యే రీతిలో పరిచయం చేస్తున్నారు. ఎల్లవేళలా రైతులకు తగిన సలహాలు అందిస్తూ, దిగుబడులు పెంచి పెట్టుబడులు తగ్గించే ఆచరణాత్మక మార్గాలను చూపిస్తున్నారు. ఆయన సేవలు రైతుల ఆర్థిక స్థితి మెరుగుదలకు దోహదపడుతూ, స్థిరమైన వ్యవసాయానికి దారి చూపుతున్నాయి. లిఆలోచనల క్షేత్రంలోనూ నాయకత్వంలి వ్యవసాయ క్షేత్రంలోనే కాకుండా ఆలోచనల క్షేత్రంలోనూ అజయ్ తన నాయకత్వాన్ని స్పష్టంగా చాటుకుంటున్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సాగులోని సవాళ్లు, వ్యవసాయ విధానాల్లో మార్పుల అవసరం వంటి అంశాలపై వివిధ దినపత్రికల్లో ఆలోచనాత్మక సంపాదకీయ వ్యాసాలు రాస్తూ రైతుల గొంతుకగా నిలుస్తున్నారు. ఈ రచనలు సమస్యలను వెలికి తీయడమే కాకుండా, ఆచరణయోగ్యమైన పరిష్కారాలను సూచిస్తూ చర్చకు దిశానిర్దేశం చేస్తున్నాయి.




రైతుల్లో అవగాహన పెంచడమే కాకుండా, విధాన నిర్ణయకర్తలకు కూడా మార్గనిర్దేశం చేస్తూ వ్యవసాయ రంగంలో సానుకూల మార్పులకు ప్రేరణగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ, "మారుతున్న వాతావరణ పరిస్థితులు, రోజురోజుకీ పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాల నేపథ్యంలో రైతులు తమ సాగు తీరును కాలానుగుణంగా మార్చుకోవాల్సిన అవసరం ఉంది. రసాయనాల వినియోగాన్ని క్రమంగా తగ్గించి, నేల సారం పెంచే సేంద్రియప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలి. అదే సమయంలో సాగులో సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. నేల పరీక్షల ఆధారిత ఎరువుల వినియోగం, వాతావరణ సమాచారం ఆధారంగా సాగు నిర్ణయాలు, డ్రిప్‌స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ నీటిపారుదల పద్ధతులు, డిజిటల్ సలహా వ్యవస్థలు రైతుకు ఖర్చులు తగ్గించి లాభాలు పెంచే మార్గాలు. జీవ ఎరువులు, ఆధునిక సాంకేతికత కలిసి అమలైతేనే స్థిరమైన దిగుబడులు, ఆరోగ్యకరమైన నేలతో పాటు రైతుకు స్థిరమైన ఆదాయం సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు.

### సుస్థిర వ్యవసాయం వైపు మరో మైలురాయి

రైతు సంక్షేమమే లక్ష్యంగా, భూమిపంటమనిషి ఆరోగ్యం సమతుల్యంలో ఉండే సుస్థిర వ్యవసాయం వైపు సాగును నడిపించాలనే అజయ్ ప్రయత్నాలకు ఈ అవార్డు మరో మైలురాయిగా నిలిచింది. రైతుల అభివృద్ధికి అంకితభావంతో అజయ్ అందిస్తున్న సేవలను గుర్తించి జై కిసాన్ ఫౌండేషన్ అందించిన ఈ గౌరవం, వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న అనేక మందికి ప్రేరణగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ప్రకృతిసాంకేతిక సమన్వయంతో రైతు భవిష్యత్తును బలపరచాలనే ఆయన ఆలోచనలకు ఈ గుర్తింపు మరింత బలాన్ని చేకూర్చిందని వారు పేర్కొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** శాసనసభ్యులు సురేంద్రబాబు ఆదేశాల మేరకు మున్సిపాలిటీ లో వెలుగు ఆఫీస్ లో జరిగిన "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్ ,ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరు తమ బాధ్యతగ వాళ్ళ ఇంటిముందు మొక్కలను పెంచాలని, చైర్పర్సన్ దిశా నిర్దేశం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, ఆర్పీ లు,డ్వాక్రా సంఘశీ లీడర్లు, డ్వాక్రా మహిళలు, పాల్గొనడం జరిగింది.

## తెలుగుదేశం పార్టీ సత్యసాయి జిల్లా అధ్యక్షులను కలిసిన పరిగి మండలం నాయకులు



**పరిగి మేజర్ న్యూస్ ;** తెలుగుదేశం పార్టీ,సత్యసాయి జిల్లా అధ్యక్షులు గా నియమితులైన మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు ఎం.ఎస్ రాజు గారి స్వగృహంలో హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా ఇటీవలే ఎన్నికైన పరిగి వడ్డే హనుమయ్య టిడిపి నాయకులు మంగళవారం అనంతపురంలో ఎంఎస్ రాజు గారికి శాలువా కప్పి పుష్పగుంచం అందజేసి సన్మానించారు. అదేవిధంగా హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అయిన వడ్డే హనుమయ్యకి టీడీపీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు దుశ్యాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత , పరిటాల శ్రీరామ్ ఎంపీ పార్థసారథి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రమేష్ లక్ష్మణ్ రావు బాబు వంశీ కుమార్ పెనుకొండ శ్రీనివాసులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ సత్యసాయి జిల్లా అధ్యక్షులను కలిసిన పరిగి మండలం నాయకులుతెలుగుదేశం పార్టీ,సత్యసాయి జిల్లా అధ్యక్షులు గా నియమితులైన మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు ఎం.ఎస్ రాజు గారి స్వగృహంలో హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా ఇటీవలే ఎన్నికైన పరిగి వడ్డే హనుమయ్య టిడిపి నాయకులు మంగళవారం అనంతపురంలో ఎంఎస్ రాజు గారికి శాలువా కప్పి పుష్పగుంచం అందజేసి సన్మానించారు. అదేవిధంగా హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అయిన వడ్డే హనుమయ్యకి టీడీపీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు దుశ్యాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత , పరిటాల శ్రీరామ్ ఎంపీ పార్థసారథి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రమేష్ లక్ష్మణ్ రావు బాబు వంశీ కుమార్ పెనుకొండ శ్రీనివాసులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం కోసం వస్తే..

# కాటికి పంపారు

### చికిత్స అందక మృతివైద్యం నిర్లక్ష్యం మహాప్రభు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో దారుణం




**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 23** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం అత్యంత దారుణమైన ఘటన చోటుచేసుకుంది. తాడిపత్రి నియోజకవర్గం లోని పెద్దవడుగూరు మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి సోమవారం మధ్యాహ్నం చికిత్స కోసం అత్యవసర వైద్య విభాగానికి చేరుకున్నాడు. అతని పరిస్థితి అత్యంత విశ్రమంగా ఉండడంతో పరీక్షించిన వైద్యులు అతనికి ఎం ఆర్ ఐ స్కానింగ్ రాశారు. సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. దీంతో విధులలో ఉన్న సిబ్బంది అతనిని తీవ్ర నిర్లక్ష్యం చేశారు. దీంతో మంగళవారం ఉదయం ఇతర సిబ్బంది ఆసుపత్రి అత్యవసర వైద్య విభాగానికి చేరుకున్నారు. దీంతో ఉదయం విధులను చేరిన సిబ్బంది ఏకంగా ఇక్కడ వైద్యం అందించరని ఓపీ కి వెళ్లాలని ఉచిత సలహాను అందించారు. దీంతో వారి కుటుంబ సభ్యులు తప్పని పరిస్థితుల్లో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని సందర్శకుల వసతి కేంద్రంలో నిలిచిపోయారు. దీంతో అతను మంగళవారం మధ్యాహ్నం చికిత్స అందకనే మృతి చెందాడు. అయితే విషయాన్ని బయట పడకుండా అత్యంత జాగ్రత్త పడిన సంబంధిత సిబ్బంది వారిని మృతదేహాన్ని వేగవంతంగా వారి గ్రామానికి తరలించాలని వారిని భయభ్రాంతులకు గురి చేశారు. రాష్ట్రం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఇది పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

## సజావుగా సర్వసభ్య సమావేశం




**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం సజావుగా జరిగింది . మంగళవారం ఎంపీడీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి హాజరయ్యారు . ఈ సందర్భంగా మండలంలోని అన్ని శాఖల అధికారులు జరిగిన అభివృద్ధి పనులను, సమస్యలను , జరగాల్సిన పనులను వివరించారు .అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు . ముఖ్యంగా వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండి పర్యవేక్షించాలని సూచించారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి పనులు నడిపించాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచనలు సలహాలు అందజేసి రైతుల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో తిరుపాల్, సీనయ్య ,ఉజ్జినప్ప, నరేష్ , లక్ష్మీదేవి ,శశికళ , ఎంపీటీసీ జాఫర్ అన్ని శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కుంటుమారమ్మకు ప్రత్యేక పూజలు

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలో మల్లాపురం గ్రామ సమీపంలో వెలసిన వెలసిన కుంటూ మారమ్మకు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్తీక మాసం సందర్భంగా అమ్మవారికి తెల్లవారుజామున అమ్మవారి విగ్రహానికి జలాభిషేకం తైలాభిషేకం గంగాభిషేకం నిర్వహించి పూలమాలలతో అలంకరించారు అనంతరం పూజలు నిర్వహించే మహా మంగళారతులు అందించి భక్తాదులకు తీర్థప్రసాదాలు వినియోగించారు ఈ సందర్భంగా అమ్మవారికి దర్శించుకునేందుకు కర్ణాటక కు సంబంధించి చుట్టుపక్కల గ్రామాల నుండి బళ్ళారి నగరం నుండి రాయదుర్గం పట్టణం నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్సై ఆంజనేయులు



**పెద్దవడుగురు మేజర్ న్యూస్** పెద్దవడుగురు ఎస్సీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూవిద్యార్థులు సామాజిక అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని, చట్టాలు, సైబర్ నేరాలు,గంజాయి వ్యసనాల వల్ల కలిగే నష్టాలు అనర్తలపై అవగాహన కల్పించారు. చిన్నప్పటి నుండే అవగాహన పెంపొందిస్తే, రాబోయే రోజుల్లో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చని ఆయన పేర్కొన్నారు.



## బాలయ్య అభిమాని అశోక్‌ని అభినందించిన తెలుగు మహిళలు

**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:-** హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ సినిమా సనాతన హిందూ ధర్మం, విలువలు ఆలయాల విశిష్ట గురించి సందేశమిచ్చే గొప్ప సినిమా అఖండ. అటువంటి సినిమాకి తన ఆధ్వర్యంలో కార్యకర్తలకు, తెలుగు మహిళకు సినిమా చూపించాలని మంచి ఉద్దేశంతో 4వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యన్.టి అశోక్ తన సొంత డబ్బుతో 15మందికి టికెట్లు ఇప్పించి తనకు బాలకృష్ణపై, సినిమాపై ఉన్న అభిమానాన్ని దైవ భక్తి ని చాటుకున్నారు. ఈ సందర్భంగా తెలుగు మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అశోకుని అభినందించారు.

# రబీ ఈ క్రాప్ పంట నమోదు చేసుకోవాలి ..ఏవో భారతి




**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా రబీ సీజన్‌లో పంటలు సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ-క్రాప్ పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి భారతి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని టి. సదుం గ్రామంలో ఈ-క్రాప్ పంట నమోదు కార్యక్రమాన్ని ఆమె క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందించే వివిధ రకాల సబ్సిడీ, పంట బీమా, నష్టపరిహారం, మద్దతు ధర వంటి ప్రయోజనాలు పొందాలంటే ఈ%-%క్రాప్ నమోదు అత్యంత కీలకమని తెలిపారు. పంట నమోదు చేయని రైతులు భవిష్యత్తు లో ప్రభుత్వ పథకాలలబ్ధిని కోల్పోయే అవకాశం ఉందని తెలిపారు.అనంతరం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా గ్రామంలో సాగు చేసిన మొక్క జొన్న, వేరుశనగ పంటను పరిశీలించారు. పంటల్లో కనిపిస్తున్న తెగుళ్ళ, పురుగు దాడి పై రైతులకు అవగాహన కల్పిస్తూ తగిన నివారణ చర్యలను సూచించారు. పంట ఆరోగ్యంగా పెరిగేందుకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు సలహాలు అందించారు.రైతులు తమ భూముల్లో సాగు చేసిన పంటల వివరాలను సమీప రైతు సేవా కేంద్రాలను సంప్రదించి,అధికారుల సహకారంతో వెంటనే ఈ క్రాప్‌లో నమోదుచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది స్థానిక రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి గోల్ షాట్ బాల్ పోటీల్లో బ్లూమూన్ విద్యార్థులు ద్వితీయ స్థానం



**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి పట్టణంలోని స్థానిక గంగమ్మ మోరి ఎదురుగా ఉన్న బ్లూ మూన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు డిసెంబర్ 20 నుంచి 22వ తేదీల వరకు గుంతకల్లు లోని మాంటిసోరి స్కూల్ ప్రాంగణంలో నిర్వహించారు. రాష్ట్ర స్థాయి 3వ ఆంధ్రప్రదేశ్ గోల్ షాట్ బాల్ పోటీలలో ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టు తరపున పాల్గొని అద్భుతమైన ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించారు. వ గెలుపొందిన విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందించి, వారికి పతకాలు, ప్రశంసా పత్రాలను చైర్మన్ మంచి శివ శంకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గోల్ షాట్ బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ రాజేంద్రనాథ్, ఆంధ్రప్రదేశ్ గోల్ షాట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ మనోహర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. సురేంద్ర రెడ్డి, ఇన్‌చార్జ్ సి. మాధవరెడ్డి అభినందించారు.రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థులు త్వరలో జరిగే జాతీయ స్థాయి గోల్ షాట్ బాల్ పోటీలలో కూడా పాల్గొని మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు జి. రామాంజులరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# “రైలు ప్రమాదంలో మృతిచెందిన చిరుత..”

**-రాత్రివేళల్లో భయం..భయంతో విధులు నిర్వహిస్తున్న రైల్వే సిబ్బంది -ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్న రైల్వేకార్మికులు**



**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** దక్షిణ మధ్య రైల్వే,గుంతకల్లు డివిజన్ పరిధిలోని ఆదోని-వాడి సెక్షన్, కోసిగి-కుప్పగల్లు స్టేషన్ల మధ్య ఓ చిరుతపులిని రైలు ఢీకొనడంతో చిరుతపులి అక్కడికక్కడే మృతి చెందినట్లు రైల్వే డివిజనల్ కేంద్రానికి సమాచారం అందింది..దీంతో రాత్రి వేళల్లో విధులు నిర్వహించే పెట్రోలింగ్ సిబ్బంది రైలుమార్గం వెంబడి వన్యమృగాలు సంచరిస్తూండ టంతో భయం..భయంతో విధులు నిర్వహిస్తున్నారు. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని ఆదోని-వాడి సెక్షన్ కోసిగి-కుప్పగల్లు ఎగువ రైలుమార్గం కిలోమీటర్ నంబర్ 510/23-25 మధ్య సోమవారం రాత్రి ఓ చిరుతపులి రైలు ఢీకొన్న ప్రమాద ఘటనలో చిరుత అక్కడికక్కడే మృతిచెందిన విషయాన్ని గుర్తించిన నైట్ పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న చిన్న యల్లప్ప తెల్లవారుజామున 03:15 గంటలకు రైల్వే అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈమార్గంలో వన్యమృగాలు అడపాదడపా సంచరిస్తున్నాయని కావున రైల్వేయాజమాన్యం ప్రత్యేక దృష్టిసారించి రాత్రివేళల్లో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని అదనంగా మరోకరిని నియమించడంతోపాటు ప్రమాదనివారణ చర్యలు చేపట్టాలని రైల్వే కార్మికులు యాజమాన్యానికి కోరుతున్నారు.

# రైతు దినోత్సవం మరచిన ప్రభుత్వం..

**మాజీ జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్..**



పుట్టపర్తి. మేజర్ న్యూస్: - జాతీయ రైతు దినోత్సవం నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వం మరచిపోయిందని శ్రీ సత్యసాయి జిల్లా మాజీ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన పుట్టపర్తిలో మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి అంకితభావంతో కృషిచేసిన మాజీ ప్రధాని చరణ్ సింగ్ జయంతి సందర్భంగా ప్రభుత్వం గతంలో డిసెంబర్ 23న జాతీయ దినోత్సవం నిర్వహించాలని తీర్మానం చేసిందని, రైతు దినోత్సవాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మర్చిపోయాయన్నారు. రైతుల అభివృద్ధి సంక్షేమం తో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, న్యాయమైన విధానాల అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రైతు దినోత్సవ కార్యక్రమాలు జరిపి రైతులకు ప్రోత్సాహకాలు ఇచ్చి ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లాల్సిన ప్రభుత్వం వీటిపై దృష్టి సారించకపోవడం శోచనీయం అన్నారు. గత ఏడాది మామిడికి హెక్టర్ కు 4500 చొప్పున ప్రీమియం కట్టించుకుని ఇప్పటివరకు ఇన్సూరెన్స్ గురించి ఎలాంటి సూచనలు చేయలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సబ్సిడీపై విత్తనాలతో పాటు ఎరువులు అందజేయాలని డిమాండ్ చేశారు.

# కొండకమర్ల జడ్పీ హైస్కూల్లో గణిత దినోత్సవం



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొండకమర్ల జడ్పీ హైస్కూల్లో మంగళవారం గణిత దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన గణిత నమూనాలు బాగా ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణా నాయక్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి, విద్యార్థిని గణితములో పట్టు సాధిస్తే మిగతా వాటిలో మెరుగు పడతారని తద్వారా ఉన్న స్థాయికి ఎదగడానికి గణితం చక్కగా ఉపయోగపడుతుందన్నారు. గణితం విషయంలో ఇష్టపడి, శ్రద్ధగా చదివితే చాలా సులువుగా అర్థమవుతుందని ఉపాధ్యాయులు పిల్లలకు వివరించారు. ప్రతి ఒక విద్యార్థి గణితం సబ్జెక్టు ను ఇష్టపూర్వకంగా చదువుకొని ముందు కెళ్లాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా మరియు ఉపాధ్యాయులు చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునులు, కృష్ణవేణి రాధ, జబీనా వెంకటేష్, నాగరాజు, నరేష్, సుధాకర్ రెడ్డి, అశోక్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కదిరిని కప్పేసిన పొగమంచు

**చలికి గజగజ వణుకుతున్న పట్టణ వాసులు**

**ఉదయం9 గంటల వరకూ వీడని మంచు**

**కదిరి, మేజర్ న్యూస్ :** రోజురోజుకు మంచు అధికంగా పడుతుండడం.. విపరీతంగా చలి వేస్తుండడంతో పట్టణ వాసులు ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. గత 20రోజులుగా చలివిపరీతంగా ఉండడం జరుగుతోంది. మంగళవారం కదిరిని మంచు కప్పేయడం జరిగింది. పొగ మంచు కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్డుపై ముందు వెళ్తున్న వాహనం కనపించనంతగా మంచు కురవడం జరిగింది. ఓ వైపు వాహనదారులు లైట్లను వేసుకొని, హారన్ కొడుతూ వాహనాలు వెళ్లారు. మంచు ఎక్కువగా పడుతుండడంతో పట్టణ వాసులు ఉదయం 9 గంటల ఇళ్ల నుంచి బయటకు రాలేదు. ఎంతో ముఖ్యమైన పనులున్న వారే కనిపించారు. ఈ నెలంతా ఇలాగే ఉంటుందని పట్టణ వాసులు చర్చించుకోవడం జరిగింది.

# ఎమ్మెల్యే కందికుంటను సన్మానించిన టిడిపి నాయకులు

**మండల తెలుగు యువత అధ్యక్షుడిగా రాజశేఖర్**



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** నంబులపూలకుంట మండల తెలుగు యువత అధ్యక్షుడు గా పడమర నడింపల్లి కి చెందిన రాజశేఖర్ యాదవ్ ను కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నియమించారు. తెలుగు యువత అధ్యక్షుడు గా ఎమ్మెల్యే నియమించిన సందర్భంగా ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు. సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు పూలమాల వేసి, దుశ్శాలువ కప్పి సన్మానించారు. తెలుగు యువత అధ్యక్షుడిగా నియామకానికి సహకరించిన మాజీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు , అలాగే మండల కన్వీనర్ శ్రీరాములునాయుడు ,అలాగే క్లస్టర్ ఇన్చార్జి దండే రవిశంకర్,పంచాయతీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు విజయ్ కుమార్ యాదవ్ ,వేణుగోపాల్ యాదవ్,రత్నమయ్య,రామకృష్ణ, ప్రతాపరెడ్డి, పోమేనాయక్, శంకర్, వెంకటస్వామి, రెడ్డప్ప,సుధాకర్,రాజేష్ యాదవ్, ఆంజనేయులు, బయప్ప యాదవ్ ,విజయ్, నితిన్,నాగరాజు పాల్గొన్నారు.

# తప్పు ఒకరిది.. దండన మరొకరికి..



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్** సోమందేపల్లి మండలం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో గత మూడు నెలల క్రితం ఫుడ్ పాయిజన్ విషయంలో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురి అయిన సంఘటనలో ఎటువంటి తప్పు చేయని ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్ పై చర్యలు తీసుకోవడం తప్పు ఒకరు చేస్తే దండన మరొకరికి విధించారని బాధితురాలు వనిత శ్రీ ఆరోపించారు. ఆమె మంగళవారం సత్యసాయి జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సోమందేపల్లి మండలంలో పనిచేస్తున్న అర్ వనిత, అయిన నేను ఈ సంఘటనతో ఎలాంటి సంబంధం లేకున్నా ఈ ఘటనలో శిక్షాత్మక బదిలీ చేయడం అన్యాయమని ఆమె వాపోయారు. ఇదే విషయాన్ని సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ దేవరాజుకు సోమవారం విన్నవించడానికి వెళ్లగా, తనను ఆఫీసులోకి కూడా రానివ్వలేదని ఆమె ఆవేద వ్యక్తం చేశారు. ఈ బదిలీని రద్దు చేయాలని ఆమె అధికారులను కోరారు. ఒకేషనల్ కోర్సులో పనిచేసే ఇన్స్ట్రక్టర్కు, మెస్, బాధ్యతలు అప్పజెప్పకపోయినా ఆమెపై కక్ష పూర్వకంగా ఈ బదిలీ జరిగిందని, ఆమెకు జరిగిన అన్యాయాన్ని, అధికారులు పునరాలోచ న చేసి తనకు సోమందేపల్లి నుండి రొద్దంకు బదిలీ చేసిన ఉత్తర్వులను రద్దుచేసి యధా స్థానంలోనే కొనసాగించాలని ఆమె కోరారు.

## 25 న చేనేత కులాల ఐక్యవేదిక కమిటీ
# సమావేశానికి తరలిరండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** చేనేత కార్మికుల ఐక్యత కోసం ఈనెల 25 జిల్లా కేంద్రంలోని మొదటి రోడ్డులో ఉన్న దేవాంగ భవన్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి చేనేతలు పెద్ద ఎత్తున తరలి రావాలని చేనేత నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పాత్రికేయుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ జిల్లా చేనేత కులాల ఐక్యవేదిక రాబోయే రోజుల్లో నేతన్న కష్టాలను పాలకుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు.వ్యవసాయం తర్వాత అత్యధిక జనాభాకు ఉపాధి చూపుతున్న రంగం చేనేత రంగం ఈ రంగంలో పని చేస్తున్న చేనేత కళాకారులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వారి జీవన విధానంలో అభివృద్ధి కొరకు కృషి చేయాలని కోరారు. అనంతపురం జిల్లా చేనేత కులాల ఐక్యవేదిక నాయకులు తొందర్లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ని కలిసి పలు సమస్యలను వారి దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు.నగరంలోని ఎమ్మెల్యే,ఎంపీలను జిల్లా కలెక్టర్,అధికారులను కలిసి నేతన్న చేనేత విగ్రహానికి స్థలం చూపాలని,నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని కోరడం



జరుగుతుందని తెలిపారు. చేనేత కళాకారులకు పెన్షన్లు, ఉచిత విద్యుత్తు,నేతన్న భరోసా,మగ్గాలు ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీ రుణాలు, నివాస గృహాలను మంజూరు చేయించుకునేందుకు ఐక్యవేదిక కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, తొగట వీర క్షత్రియ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు బండి శ్రీనివాసులు, బిజెపి పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మారుతి గోవింద ప్రసాద్,దేవాంగ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు సదాశివం, చేనేత కులాల వివాహ ఐక్యవేదిక కన్వీనర్ జొన్న నాగభూషణం, కుర్నిశాలి అనంతపురం జిల్లా అధ్యక్షులు ఆర్.మహాదేవ ప్రసాద్, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు జింక సూర్యనారాయణ, స్వకులశాలి జిల్లా నాయకులు సీ.ఎస్. కృష్ణమోహన్, దేవాంగ సంఘం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు మడకశిరలో
# అభినందన సభను జయప్రదం చేయండి



**గుడిబండ మేజర్ న్యూస్:-** మడకశిర శాసనసభ్యులు టీటీడీ మెంబర్ ఎమ్మెస్ రాజు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడి గా ఎన్నుకోవడం ద్వారా మడకశిర వాల్మీకి సర్కిల్ ర్యాలీ ద్వారా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో అభినంద సభ పాల్గొంటారు ఈ కార్యక్రమాన్ని బాలేపల్లి క్లస్టర్ ఇంచార్జ్ రాజు విజ్ఞప్తి మేరకు మండలం లోని నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున అభినంద సభను తరలి వెళ్లి అభినంద సభను విజయవంతం చేయాలని కోరారు.

## భాష్యం ఇంట్రా స్పోర్ట్స్ విజేతల ర్యాలీ..
### వ్యాయామ ఉపాధ్యాయులకు సన్మానం




**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :-** స్థానిక పట్టణంలో గల భాష్యం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు అనంతపురం నగరం పిటిసి గ్రౌండ్లో జరిగిన భాష్యం ఇంట్రా స్పోర్ట్స్ పోటీలలో పాల్గొని క్రికెట్ లో జిల్లా స్థాయి పోటీలలో విజేతలుగా హిందూపురం భాష్యం విద్యార్థులు నిలిచారు,విజయం సాధించిన క్రీడాకారులతో ర్యాలీ నిర్వహించారు, వారిని చైర్మన్ రామకృష్ణ వైస్ చైర్మన్ హనుమంతరావు, జెడ్ ఈ ఓ రవి వర్మ లు అభినందించారు.భాష్యం ఇంట్రా స్పోర్ట్స్లో విజయం సాధించిన హిందూపురం బ్రాంచ్ క్రీడాకారుల ర్యాలీ ఆకట్టుకుంది. విజేతలు పతకాలతో, ట్రోఫీలు పట్టుకుని ఊరంతా తిరిగి క్రీడల స్ఫూర్తిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. క్రీడల్లో విద్యార్థులను శిక్షణ ఇచ్చి విజయం సాధించేందుకు ప్రోత్సహించిన శిక్షకులకు గౌరవపూర్వకంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా క్రీడల ప్రోత్సాహం మరింత పెరిగేలా అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అశోక్, హెచ్ ఎం దీపిక, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో
# జాతీయ గణిత దినోత్సవం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం 3వ రోడ్డు సాయి విజ్ఞాన్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల డైరెక్టర్లు ఎం.పి.శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లావణ్య రామ్ పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ.వి.వి.మునిస్వామి ( విశ్రాంత ప్రొఫెసర్ ఎస్ వి యూనివర్సిటీ తిరుపతి) పాల్గొన్నారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందరికీ జాతీయ గణిత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలు హార్డీ రామానుజన్ సంఖ్య అయిన 1729 ప్రాముఖ్యతను తెలియజేశారు. అలాగే విద్యార్థులకు ప్రశ్నావినోదం పోటీని నిర్వహించారు. పోటీలలో విద్యార్థులు తమ మేధాశక్తిని కనబరిచారు. అలాగే విద్యార్థులందరూ ప్రాజెక్టులు చేసుకొని



వచ్చి చక్కగా వివరించారు. ప్రాబబులిటీ, అప్లికేషన్ ఆఫ్ ట్రిగ్నోమెట్రీ, ఫ్రాక్షన్స్ తదితర అంశాల పై పిల్లలు నమూనాలను తయారుచేశారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు వాటిని తిలకించి తమ ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్వయంగా పాఠశాల డైరెక్టర్లు న్యాయాధికారులుగా వ్యవహరించినందుకు, విద్యార్థులను ప్రోత్సహించినందుకు తల్లిదండ్రులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## పోకిరీలపై కఠిన చర్యలు తీసుకోవాలి
### వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిది పెద్దన్న డిమాండ్



**కూడేరు మేజర్ న్యూస్:-** అనంతపురం జిల్లా కేంద్రంలో పోకిరీలు వ్యవహరిస్తున్న తీరు ను చూస్తుంటే ప్రజలు తమ ప్రాణాలను అరిచేతులలో పెట్టుకొని ఎప్పుడు ఏం జరుగుతుంధో అని భయాందోళనకు గురవుతున్నారని రోజు రోజుకు పోకిరిల ఆగడాలు మితిమీరిపోతున్నాయని అటువంటి వారిపట్ల పోలీసులు కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈరోజు ఏకంగ పోలీసులపైనే దాడులకు తెగబడుతున్నారని విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న గుర్తు చేశారు. అటువంటి పోకిరిల పైన ఇప్పటినుంచైన పోలీసులు కఠినంగ వ్యవహరించాలని రాజకీయ కనుసన్నులలో కాకుండ పోలీసులు చట్టపరంగ కఠినంగ వ్యవహరించి ఉంటే ఇటువంటి సంఘటనలు జరిగేవి కాదని ఇప్పటినుంచి అయిన పోలీసులు కఠినంగ వ్యవహరించి ఎక్కడైతే పోకిరీలు ఇలాంటి సంఘటనలకు పాల్పడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారో అటువంటి వారిపైన ప్రత్యేక పోలీసు బృందాలు నిఘా బృందాలు ఏర్పాటు చేసి పోకిరిల ఆటలను అరికట్టాలని ప్రజలు స్వేచ్ఛగ జీవించే విధంగ చర్యలు చేపట్టాలని విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్ చేశారు

## నేడు తెదేపా జిల్లా అధ్యక్షులు,
# ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు అభినందన సభ



**శ్రీ సత్య సాయి జిల్లా మేజర్ న్యూస్:-** తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి గౌరవనీయులు ఎమ్మెస్ రాజు ని నియమించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు నియోజకవర్గ టిఎన్టియుసి ఉపాధ్యక్షులు చిట్నడుకు మహాలింగప్ప తెలిపారు. ఆయన మాట్లాడుతూ నేడు మడకశిర నియోజకవర్గం కు ఎమ్మెల్యే జిల్లా నూతన అధ్యక్షులు బాధ్యత కొన్న కరుణంలో ఎంఎస్ రాజు కు నియోజకవర్గంలో భారీ ర్యాలీ అనంతరం ఆయనకు అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. అలానే తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తూ, కార్యకర్తల సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కార మార్గాలు చూపగల సమర్థ నాయకుడిగా ఎమ్మెస్ రాజు గుర్తింపు పొందారు. ఎమ్మెస్ రాజు నాయకత్వంలో శ్రీ సత్య సాయి జిల్లాలో తెలుగుదేశం పార్టీ మరింత బలంగా ఎదుగుతుందని ప్రజల నమ్మకాన్ని మరింత పొందుతుందని మేము విశ్వసిస్తున్నాము. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలను, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారి దూరదృష్టిని ముందుకు తీసుకెళ్లడంలో ఎమ్మెస్ రాజు కీలక పాత్ర పోషిస్తారని ఆశిస్తున్నాము. ఈ బాధ్యత విజయవంతంగా నిర్వర్తిస్తూ పార్టీ అభివృద్ధికి, ప్రజాసేవకు అంకితభావంతో పని చేస్తారని ఆకాంక్షిస్తూ మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు.

## 26 న వికసిత్ భారత్ గ్యారంటీ
## ఫర్ రోజ్ ఘర్ అజీవిక మిషన్ గ్రామసభలు



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 23:** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కేంద్రం నందు ఈనెల 26న ఈనెల 26 న వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ ఘర్ అజీవిక మిషన్ గ్రామసభ అవగాహన సదస్సులు నిర్వహించాలని స్థానిక ఎంపీడీవో రామారావు మరియు ఏపీవో శివన్న తెలిపారు. వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కేంద్రం నందు అవగాహన కల్పించుటకు ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామసభల యందు వేతన దారులు మెట్లు శ్రమశక్తి సంఘాల సభ్యులు రైతులు మహిళా సంఘాల సభ్యులు గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించుటకు ఈ గ్రామ సభలో నిర్వహిస్తారని పేర్కొన్నారు. కావున పైన తెలిపిన షెడ్యూల్ ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖల వారు హాజరై ఈ గ్రామసభల ఫోటోలు మరియుడి వీడియోలను గ్రామపంచాయతీ కార్యదర్శులు పంచాయితీ నిర్ణయి యాప్ నందు అప్లోడ్ చేసి జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు.

## గుడిబండ మండలం డిప్యూటీ తహశీల్దార్
## రామ్ గోపాల్ రెడ్డి జన్మదిన వేడుక

**గుడిబండ మేజర్ న్యూస్:-** గుడిబండ డిప్యూటీ తాసిల్దార్ రామ్ గోపాల్ రెడ్డి గుడిబండ తహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ సిబ్బంది జన్మదిన వేడుక నిర్వహించారు డిప్యూటీ తాసిల్దార్ రామ్ గోపాల్ రెడ్డి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు, ఆయన ను రెవెన్యూ సిబ్బంది అభినందించారు.



## యు టి ఎఫ్ నాల్గవ జిల్లా మహాసభను
# జయప్రదం చేయండి

**గుడిబండ మేజర్ న్యూస్:-** గుడిబండ ZPHS పాఠశాల నందు గుడిబండ %ఖుఖీ% అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివా నాయక్, కదురన్న శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు శ్రీ భూతన్న జిల్లా కార్యదర్శి నరసింహప్ప, మడకశిర మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాలింగప్ప, జోగప్ప ఆధ్వర్యంలో గుడిబండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ గోవిందప్ప చేతుల మీదుగా యూటీఎఫ్ నాల్గవ జిల్లా మహాసభల పోస్టర్ను విడుదల చేస్తూ 28 - 12-2025 ఆదివారం ఉదయం 10 గంటలకు మడకశిర పట్టణములోని రోడ్లు భవనములు విశ్రాంతి భవనము నందు జరుగు యుటిఎఫ్ నాల్గవ జిల్లా



మహాసభలను గుడిబండ మండలంలోని యుటిఎఫ్ కామ్రేడ్స్ మరియు ఉన్నత, ప్రాథమికోన్నత,ప్రాథమిక పాఠశాల లోని ఉపాధ్యాయులందరూ అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని తెలియజేశారు.

## విద్యార్థికి యాక్సిడెంట్ అయి 9 రోజులైనా పట్టించుకోని సంక్షేమ శాఖ మంత్రి

### వార్డెన్‌ను వర్కర్ ను సస్పెండ్ చేసి చేతులు దులిపేసుకున్న మంత్రి సవితమ్మ

**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 23** విద్యార్థి కే యాక్సిడెంట్ అయి తొమ్మిది రోజులైనా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పట్టించుకోలేదని విద్యార్థి సంఘం నాయకులు నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మార్చురీ వద్ద నిరసనకు దిగారు. ఘటనకు సంబంధించి వార్డెన్ మరియు వర్కర్ను సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓడిసి ప్రభుత్వ ఎస్సి హాస్టల్లో చదువుతున్న విద్యార్థి తొమ్మిది రోజుల చికిత్స అనంతరం మంగళవారం మరణించడం జరిగింది అని తెలిపారు. విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తొమ్మిది రోజులు గడిచిన ఏ ఒక్క రోజు కూడా హాస్పిటల్కు వచ్చి చూసిన పాపాన పోలేదు అన్నారు. మెరుగైన




వైద్యం కోసం బెంగళూరుకు హైదరాబాద్కు తీసుకు వెళ్ళండి అని తల్లితండ్రులు వేడుకున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. లక్ష్మీ నరసింహ తల్లితండ్రులు మరియు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి వద్ద ధర్నా నిర్వహించారు. విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి, ప్రభుత్వం తరపున కోటి రూపాయలు ఎక్స్గ్రేషన్ ప్రకటించాలన్నారు. ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఏఐఎస్బి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య, వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఏడీఏలకు ఘనంగా సన్మానం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని .. జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8వ వార్షికోత్సవం




సందర్భంగా వ్యవసాయ శాఖలో 2025 సంవత్సరానికి ఉత్తమ సేవలు అందించిన ఏడీఏలకు జిల్లా పరిషత్ హాలులో మంగళవారం ఘనంగా సన్మానించారు. అనంతపురం ఏడిఏ జిఎం అల్తాఫ్ అలీ ఖాన్, కదిరి ఏ డి ఏ సనావుల్లా, ఉరవకొండ ఏ డి ఏ సత్యనారాయణ లకు జెడిఎ ఉమామహేశ్వరమ్మ, జై కిసాన్ ఫౌండేషన్ ప్రతినిధులు శాలువాలు కప్పి.. మెమొంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు.

# రైతన్నకు వందనం..

### పాంచజన్య పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవం




**హిందూపురం మేజర్ న్యూస్: -** స్థానిక పట్టణం లోని పాంచజన్య పాఠశాలలో మంగళవారం జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.పాఠశాల అధ్యక్షులు పి.ఎస్. శ్రీనివాసులు, ట్రెజరర్ డి.ఎస్. నందకుమార్ లు విద్యార్థుల కరతాళ ధ్వనుల నడుమ కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యార్థులు రైతుల వస్త్రాలు ధరించి ఆహార ధాన్యాలు, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, వ్యవసాయ పనిముట్లను ప్రదర్శించారు. అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ కంటికి కనిపించని దేవుళ్ళతో పాటు మనకు రోజూ ఆహార ధాన్యాలు అందించే రైతన్నకు కృతజ్ఞతలు తెలపడం లో ఎటువంటి తప్పు లేదనీ, ప్రకృతి వైపరీత్యాలు, పంటలకు సరైన ధరలు లేకపోవడం వల్ల ఎక్కువగా నష్టపోయేది రైతు మాత్రమే అని అన్నారు.అంతేకాకుండా ప్రపంచ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంత ఉన్నతి సాధించినా, చంద్రమండలంపై కాలు మోపినా, అన్నం, వస్త్రాలు అందించేది రైతే. నేడు రైతులు, రైతు కూలీలుగా మారుతున్నారు. సమాజం అందరూ రైతులకు అండగా నిలబడాలి అని ఆయన అన్నారు. విద్యార్థి దశనుంచే పొలాలను సందర్శించి వ్యవసాయ జ్ఞానం పెంపొందించుకోవాలి అంటూ విద్యార్థులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, ఏ.ఓ. భాస్కర్, సూపరింటెండెంట్ విజయీంద్ర, ఏ.హెచ్.ఎం.లు శశికల, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## అభివృద్ధికి మారుపేరు టీడీపీ

చిలమత్తూరు మేజర్ న్యూస్ :- మండల పరిధిలోని శెట్టిపల్లి పంచాయితీ గ్రామం నుంచి బీదరెడ్డి పల్లి గ్రామానికి వెళ్లే దారిలో ఎన్నో ఏళ్లగా దారి సమస్యకు



మంగళవారం టీడీపీ నాయకులు శ్రీకారం చుట్టారు.. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకుమండల కో ఆర్డినేటర్ రంగారెడ్డి చొరవతో స్థానిక మండల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో పరిస్కారం చూపారు. వర్షాకాలం వస్తే బీదరెడ్డిపల్లికి శెట్టిపల్లికి మధ్య అంతరాయం ఏర్పడి అటు ఇటు వెళ్లడానికి దారి సమస్యలు ఏర్పడుతున్న సమస్యను గుర్తించి వంకకు దారిని ఏర్పాటు కోసం పైపులైను ఏర్పాటు చేశారు శెట్టి పల్లి గ్రామస్తులు బీదిరెడ్డిపల్లి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు మల్లి రెడ్డి, హనుమంత రెడ్డి, ప్రవీణ్, విజయ్ కుమార్, చంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న 3 ట్రాక్టర్లు స్వాధీనం



పెద్దవడుగురు మేజర్ న్యూస్ కొండూరు గ్రామం నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తూ వేరే ప్రదేశాలలో అమ్ముతున్న రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి డ్రైవర్లను మహేశ్వరరెడ్డి, శ్రీను లను అదేవిధంగా చిట్టూరు గ్రామం నుండి ఇసుకను తరలిస్తున్న రామచంద్ర ను అరెస్టు చేసి మూడు ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలియజేశారు.

## గోవర్ధన్ యాదవ్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ..

కూడేరు మేజర్ న్యూస్:- కూడేరు గ్రామ నివాసి గొల్ల గోవర్ధన్ యాదవ్ కు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రి యందు చికిత్స పొంది ఆరోగ్యం బాగు కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్,



పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి అప్లై చేయడంతో మంగళవారం పయ్యావుల బ్రదర్స్, ఆశీస్సులతో పయ్యావుల శ్రీనివాసులు చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కు 60 వేల రూపాయలు పంపిణీ చేసినట్లు స్థానిక కూడేరు తెదేపా నాయకులు గోవర్ధన్ యాదవ్ విలేకరులకు తెలియజేశారు. పయ్యావుల ప్రదర్శకు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ బొమ్మినేని మల్లికార్జున, బొజ్జన్న యాదవ్, అరవకూరు ప్రసాద్, కరట్లపల్లి వెంకటప్ప నాయుడు, చింతల్ నాయుడు, ఇప్పేరు తిరుపతయ్య తదితరులు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక శాఖ మంత్రిని కలిసిన జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి..

కూడేరు మేజర్ న్యూస్:- తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్డీఏ కూటిమి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవును మంగళవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది, ఈ సందర్భంగా శ్రీధర్ చౌదరి మాట్లాడుతూ, అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెండవసారి ఎందుకు చేసినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఐటీ విద్యాశాఖ మంత్రి లోకేష్ కు, మంత్రి పయ్యావుల కేశవ కు, అనంతపురం జిల్లా అధ్యక్షులు పూల నాగరాజుకు, జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలకు ప్రజాప్రతినిధులకు నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..

## మా పోరాటంతోనే కల్తీకల్లు ఆగింది

### - బీఎస్పీ చిందనూరు నాగరాజు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** నియోజకవర్గ బడుగు, బలహీన వర్గాల ఆరోగ్యం, వారి ఉన్నతి కోసం బీఎస్పీ చేసిన పోరాటంతో నియోజకవర్గంలో కల్తీకల్లుకు చెక్ పడిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం



మీడియాతో మాట్లాడారు. గత కొన్ని రోజులుగా కల్తీకల్లు పై మేము చేసిన పోరాట ఫలితంగా ఎక్సైజ్ అధికారులు స్పందించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ ఐపీఎస్ రాహుల్ దేవ్ శర్మ, అనంతపురం డీసీ నాగమద్దయ్య, రాయదుర్గం, కణేకల్లు ఎక్సైజ్ సీఐలు మహేష్ కుమార్, ఉమాబాయి లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అయితే రాయదుర్గం నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో కల్తీకల్లును అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాజకీయ నాయకులు, ఎక్సైజ్ అధికారులు కల్తీకల్లు అమ్మకాలకు తావివ్వకుండా చర్యలు చేపట్టాలని కోరారు. అలా కాకుండా నామ్కే వాస్తే రెండు మూడు రోజులు అమ్మకాలు నిలబెట్టి, తిరిగి కల్తీకల్లు అమ్మడానికి అనుమతులు ఇస్తే మాత్రం బీఎస్పీ పార్టీ చూస్తూ ఊరుకోదని, ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

## పేదరికం ఒకవైపు... ప్రాణాంతక వ్యాధి మరోకవైపు

### -క్యాన్సర్ బాధితుడికి అండగా నిలిచిన మాస్టారు బద్దే నాయక్
### -బాధిత కుటుంబానికి రూ. 15,000 ఆర్థిక సాయం అందజేత..

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:-** పేదరికం ఒకవైపు, ప్రాణాంతక వ్యాధి మరొకవైపు మధ్య క్యాన్సర్ బాధితుడు కొట్టుమిట్టాడుతున్నాడు. ఈ క్యాన్సర్ వ్యాధితో బాధితుడి కుటుంబాన్ని ఉక్కిరిబిక్కిరి చేసింది. ఈ విషయాన్ని ఆ గ్రామస్తులు ఉపాధ్యాయులు రాజగోపాల్ ద్వారా బద్దే నాయక్ కి తెలియజేయడం తో మానవత్వమే ప్రాణవాయువుగా నిలిచేలా బద్దే నాయక్ అండగా నిలిచారు. దొడగట్ట గ్రామానికి చెందిన మోహన్ అనే వ్యక్తి గత నాలుగేళ్లుగా క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఆగిపోయిన చికిత్సవ్యాధి తీవ్రత దృష్ట్యా మోహన్ ప్రతి 15 రోజులకు ఒకసారి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాల్సి ఉంటుంది. అయితే, గత రెండు నెలలుగా ప్రయాణ ఖర్చులకు మందులకు డబ్బులు లేక చికిత్సకు దూరమయ్యారు. ఫలితంగా ఆయన ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తూ తీవ్రంగా మారింది. చికిత్స కోసం వెళ్ళడానికి మార్గం లేక ఇబ్బంది పడుతున్న



మోహన్ తన గోడును ఎస్సీ, ఎస్టీ సంఘం అధ్యక్షులు రాజగోపాల్ ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన బద్దే నాయక్ బాధితుడి దయనీయ స్థితిని చూసి చలించిన ఆయన తన వంతుగా రూ. 15000 లను రాజగోపాల్ ద్వారా కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో తాలూకా ఎస్సీ, ఎస్టీ సంఘం అధ్యక్షులు రాజగోపాల్,ట్రస్ట్ సభ్యులు తిప్పేస్వామి,మహేష్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎస్కేయూ విద్యార్థి రాజేష్ నాయక్ ఎంపిక..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 44వ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 19,20,21 ఒంగోలులో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు నుజిల్లా శ్రీనివాసరావు నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించారు.ఈ ప్రకటనలో భాగంగా ఎస్ కే యూనివర్సిటీ కి చెందిన రాజేష్ నాయక్ కి రాష్ట్ర కార్యవర్గా సభ్యునిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు నాయకులు అభినందనలు తెలిపారు.

## ప్రజలకు నీటి సదుపాయం కల్పించిన కౌన్సిలర్



**తాడిపత్రి, మేజర్ న్యూస్:**తాడిపత్రి పట్టణంలోని శివానగర్ లో నీటి నీటి సదుపాయం లేక కాలనీలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నట్లు కౌన్సిలర్ హుస్సేన్ భాష దృష్టికి వచ్చింది. ఈ సమస్యను పరిష్కారం కోసం మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదర్శాల మేరకు నీటి సదుపాయం కల్పించడానికి మంగళవారం పైపు లైన్ ఏర్పాటు చేయించినట్లు ఆయన తెలిపారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

### హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో

# ఘనంగా రైతు దినోత్సవం






అన్నదాతలను ఆహ్వానించి ఘన సన్మానం రైతన్నల జీవన విధానం గురించి వివరించిన పాఠశాల జి ఎం రామసుబ్బారెడ్డి, సీఈఓ ప్రతాప్ రెడ్డి అనంతపురం విద్య మేజర్ న్యూస్ అనంతపురం నగరం నుంచి హైదరాబాద్ జాతీయ రహదారిలో హర్ష టయోటా షోరూం ఎదురుగా ఉన్న ప్రముఖ ఇంగ్లీష్ మీడియం స్కూల్ హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం జాతీయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు.మన దేశానికి వెన్నెముకైన రైతుల సేవలను గుర్తిస్తూ స్థానిక హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రైతు దినోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల జిఎం రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ.. రైతుల కష్టం లేకుండా మనకు ఆహారం లభించదని, మన దేశానికి వెన్నెముక రైతని అలాంటి రైతులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రైతుల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తూ ప్రసంగించారు. అలాగే పాఠశాల సీఈవో ప్రతాపరెడ్డి మాట్లాడుతూ.. మనం తినే ప్రతి గింజ వెనక రైతు కష్టం దాగి ఉందని, రైతు శ్రమను గౌరవించడమే నిజమైన దేశభక్తిని, వ్యవసాయం మన సంస్కృతి, సాంప్రదాయమని రైతు సంతోషిస్తే దేశం సుసంపన్నమవుతుందని, భూమిని పూజించేవాడే నిజమైన రైతని అలాంటి రైతులను ఆదుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని రైతు కష్టం గుర్తిస్తే మనకు ఆహారం విలువ తెలుస్తుందని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రైతులు విద్యార్థులకు రైతుల జీవన విధానం వారి రోజువారి కష్టాలు ప్రకృతి మీద ఆధారపడి వ్యవసాయం వంటి అంశాలు విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు రైతుల జీవితం ఆధారంగా రూపొందించిన నాటికలు రైతును మైమరిపించే పాటలు నృత్యాలతో రైతుల వేషాధారణలో పాల్గొని రైతు జీవితాన్ని కళ్ళ ముందు నిలబెట్టారు. కార్యక్రమంలో పాఠశాల జిఎం రామసుబ్బారెడ్డి, సీఈవో ప్రతాపరెడ్డి, ఏజీఎం శంకర్ నారాయణ, ప్రిన్సిపాల్ ఉమా, ఉపాధ్యాయులు ,విద్యార్థులు, రైతులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబు వర్చువల్ సమావేశం...





### ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్ కృష్ణయ్య, ప్రిన్సిపల్ ఆచార్య చెన్నారెడ్డి కి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పలు సూచనలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఎన్టీఆర్ ఆడిటోరియం లో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైజర్ (డీప్ టెక్ / ఏ ఐ/ క్వాంటం) కోర్సులలో నమోదు కాబడిన స్టూడెంట్స్, ఫ్యాకల్టీని ఉద్దేశించి సందేశం, విద్యార్థులతో వర్చువల్ విధానంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. అధ్యాపకులు క్వాంటం టెక్నాలజీ గురించి అవగాహన పొంది వారి కళాశాలలో విద్యార్థులకు భవిష్యత్ సాంకేతికతను పరిచయం చేయడానికి ఎంతో దోహద పడుతుందని, క్వాంటం టెక్నాలజీస్ గురించి అవగాహన పొంది వారి వారి కళాశాలలో విద్యార్థులకు భవిష్యత్ సాంకేతికతను పరిచయం చేయడానికి ఎంతో దోహద పడుతుందని తెలిపారు. విద్యార్థులంతా క్వాంటం టెక్నాలజీ పై అవగాహన పెంచుకొని భవిష్యత్ లో మంచి అవకాశాలను అందిపుచ్చుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదిగే అవకాశం ఉందని తెలిపారు.అనంతరం జే ఎన్ టి యు అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల సి ఎస్ ఈ మూడవ సంవత్సరం చదువుతున్న సుమ ప్రభ అనే అమ్మాయి క్వాంటం టెక్నాలజీ గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో వర్చువల్ విధానంలో మాట్లాడుతూ.. జేఎన్టీయూ అనంతపురం అవలంబిస్తున్న క్వాంటం టెక్నాలజీ గురించి విపులంగా వివరిస్తూ, ఇందులో భాగంగా క్వాంటం టెక్నాలజీ ని జేఎన్టీయూ ఏ సిలబస్ లో తప్పని సరిగా ఒక ఒక సబ్జెక్ట్ గా పొంధపరచడం జరిగినదని, ఈ విధంగా చేసినందుకు గాను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపకులపతి ఓఎస్డి ఆచార్య ఎన్. దేవన్న, ఫ్యూచర్ స్కిల్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య సి. శోభా బిందు, యూనివర్సిటీ డైరెక్టర్లు, కళాశాల అన్ని విభాగాల హెచ్.ఓ.డి. లు, భోధన, భోధనేతర సిబ్బంది, అన్ని విభాగాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.